సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

శనివారం • 17 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 229 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow

www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/



అమీ.. తుమీ...

- ఎన్డీయేతో టీడీపీ కటాఫ్ • అవిశ్వాసం మనమే పెడదాం
- వైసీపీకి మద్దతు ఇస్తే వీకైపోతాం..
- టీడీపీ పొలిట్‌బ్యూరో కీలక నిర్ణయం

అమరావతి, న్యూస్‌లీడర్ : ప్రత్యేక హోదా, విభజన చట్టం అంశంపై ఒకవైపు పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికిపోతుంటే, మరో వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. కేంద్రం తీరును నిరసిస్తూ ఒక వైపు రాష్ట్ర ప్రతిపక్షమైన వైసీపీ కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసానికి నోటీసులివ్వడం, టీడీపీతో సహా పలు పార్టీలకు కలిసిరావల్సిందిగా పిలుపునిచ్చిన విషయం విధితమే. అయితే అప్పటికే కేంద్రం తీరుపై అగ్గిమీద గుగ్గిలంలా మండుతున్న టీడీపీ ముందుగా కేంద్ర కేబినెట్‌లో వున్న ఇద్దరు మంత్రులచే రాజీనామాలు చేయించిన విషయం విధితమే. అయినప్పటికీ ఎన్‌డీఏలోనే తాము కొనసాగుతున్నామంటూ సాక్షాత్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే వైసీపీ అవిశ్వాసానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, ముందుగా టీడీపీ విభజన చట్టం అంశమై ఎవరు అవిశ్వాసం పెట్టినా రాష్ట్ర ప్రయోజనాలను ఆశించి తాము మద్దతు ఇస్తామని పేర్కొనడంతో పాటు దాదాపుగా అందుకు సిద్ధమైంది కూడా. అయితే అనూహ్యంగా టీడీపీ శుక్రవారం తమ స్వరం మార్చింది. అత్యవసరంగా పొలిట్ బ్యూరో సమావేశాన్ని ఏర్పాటుచేసి, కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎన్‌డీఏలో వుంటూనే అవిశ్వాసానికి మద్దతు ఇవ్వడం సరికాదని భావించింది. అదే సందర్భంలో రాజకీయ సమీకరణాలకు కూడా తెరతీసినట్టు తెలుస్తోంది. ఒక వేళ వైసీపీ పెట్టిన అవిశ్వాసానికి తాము మద్దతు ఇస్తే పరోక్షంగా రాష్ట్రంలో వైసీపీకి ఆ క్రెడిట్ వెళ్లే అవకాశం మిగతా 2లో ▶

పోటా...పోటీగా

అవిశ్వాస తీర్మానాలు

స్వీకరించినట్టు ధృవీకరించిన స్పీకర్

సభ సజావుగా సాగితేనే అనుమతిస్తానంటూ ప్రకటన

లోక్‌సభ సోమవారానికి వాయిదా



న్యూఢిల్లీ : అంతా అనుకున్నట్టుగానే జరిగింది. శుక్రవారం పార్లమెంట్ ప్రారంభం లోనే ఏపీ అధికార పార్టీ తెలుగుదేశం, ప్రతిపక్ష వైసీపీ పోటాపోటీగా కేంద్రంపై అవిశ్వాస తీర్మానాలను లోక్‌సభ స్పీకర్‌కు అందచేశారు. దీంతో శుక్రవారం ప్రశ్నోత్తరాలు ముగిసిన తరువాత అవిశ్వాసంపై చర్చ జరిగే అవకాశం ఉందని భావించినప్పటికీ, గందరగోళ నడుమ లోక్ సభను సోమవారంకు వాయిదా వేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. సభ మిగతా 2లో ▶

డాక్టర్ల హోమం...



కొన్ని రోజులుగా చేస్తున్న సమ్మెలో భాగంగా కెజిహెచ్‌లో హోమం నిర్వహించి నిరసన తెలియజేస్తున్న జూనియర్ డాక్టర్లు -ఫోటోగ్రాఫర్, న్యూస్‌లీడర్

ప్రత్యేక హోదా కోసం పోరాడుతాం

కేంద్రంకు కొత్త చిక్కు.. మరోచోట ప్రత్యేక డిమాండ్!



పట్నా : ప్రత్యేక హోదాకోసం ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర స్థాయి ఉద్యమం జరుగుతుండగా తాజాగా మరో రాష్ట్రంలో అదే డిమాండ్‌తో ఉద్యమం ప్రారంభం కానుంది. బిహార్‌లోని జేడీయూ కూడా తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలనే డిమాండ్‌తో కేంద్రంపై పోరాటానికి దిగనుంది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విషయంలో ఎన్డీయేతో తెలుగు దేశం పార్టీ తెగదెంపులు చేసుకున్న నేపథ్యంలో బిహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్‌ను సీరియస్‌గా తీసుకోవాలని జేడీయూ కూడా వెల్లడించింది. బిహార్‌కు ప్రత్యేక హోదా కావాలని మేమూ పోరాడతామని జేడీయూ నేత కేసీ త్యాగి అన్నారు. దిల్లీలో మిగతా 2లో ▶

టీడీపీ, వైసీపీ

కుమ్మక్కయ్యాయి

- హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి
- 48 గంటల్లో స్పందించకుంటే. బంద్‌కు పిలుపునిస్తా
- గుంటూరు పర్యటనలో పవన్‌కళ్యాణ్



గుంటూరు: కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసం పెట్టే విషయంలో ఏ పార్టీకి చిత్తశుద్ధి లేదని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాన్ విమర్శించారు. ప్రత్యేక హోదా అంశంపై తెదేపా, వైకాపా నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. అవిశ్వాస పెట్టే అంశంలో రెండు పార్టీలు తేదీలను ముందుకు, వెనక్కి జరుపుతున్నాయన్నారు. అవిశ్వాస తీర్మానంపై తెదేపా, వైకాపా ఒక్కటయ్యాయని అంటున్నారని.. అక్కడే వారి కుమ్మక్కు అర్థమవుతోందని పవన్ వ్యాఖ్యానించారు.

అతిసార బాధితులకు పరామర్శ..

గుంటూరు కార్పొరేషన్‌కు హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని, కార్పొరేషన్ ఎన్నికలు జరగకపోవడంతోనే మిగతా 2లో ▶

ఇన్నాళ్లకు చంద్రబాబు

మేల్కొన్నారు



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాలుగేళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన టీడీపీ పార్టీ దిగొచ్చిందని, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఈ మిగతా 2లో ▶

ఇకపై ఈపీఎస్ పింఛను రూ. 2 వేలు



న్యూఢిల్లీ : పెన్షనర్లకు బంపర్ బొనాంజ దక్కబోతోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ కింద నెలవారీ అందించే చెల్లింపులను ప్రభుత్వం రెట్టింపు చేయబోతోందని ఓ సీనియర్ ప్రభుత్వాధికారి చెప్పారు. రాబోతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోబోతుంది. దీంతో సుమారు 40 లక్షల మిగతా 2లో ▶

రామసేతును తొలగించం..

కాపాడుతాం!



న్యూఢిల్లీ : రామసేతు కేసులో శుక్రవారం సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. ఆ చారిత్రక నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని, దానిని కాపాడటంలో తమ వంతు సాయం అందిస్తామని అందులో కేంద్రం స్పష్టంచేసింది. లంకలో ఉన్న సీతను తీసుకురావడానికి వెళ్లే సమయంలో వానరసేన సాయంతో రాముడే ఈ సేతును నిర్మించినట్లు నమ్ముతారు. ఇది తమిళనాడులోని రామేశ్వరం దగ్గర్లో ఉన్న పంబన్ దీవి నుంచి మిగతా 2లో ▶

జగమేమాయ!



పిల్లి ఎదురొచ్చినా ఫర్వాలేదు కానీ.. మోదీ ఎదురొచ్చే రూటులో ప్రయాణం వాయిదా వేసుకోవాలయ్యా..!

సంచలన వార్తాపత్రిక

లీడర్

క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | శనివారం 17-3-2018

Minimum 1 week రోజుకి రూ.40/- మాత్రమే **Size : 1x3**

CONTACT : 92466 21490 / 92982 05388 | **5% GST EXTRA**

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)
11377 8/3-7/4

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300
11137 11/2 - 11/8



LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488
11384 13/3 - 14/4



WANTED
Freshers or 1 Year Experience Male/Female Nurses to Work in Hospitals
9394745566, 9396745566
11352 20/2-22/3

ఉద్యోగావకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పార్ట్ /ఫుల్‌టైం పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 10 వేలు నుండి బస్ పాస్+మొబైల్ బిల్
8142485443, 8919992357
11354 21/2-23/3

WANTED
ఎలక్ట్రికల్ వర్క్‌లో పనిచేయుటకు హెల్పర్ కావలెను.
86885 97597
11385 13/3-20/3

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ వారిది
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్. హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970
11338 11/2 - 11/8

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543
11055 16/2 - 19/3

OLD AC BUYING
More Value any old A/C 4000 to 5000 below 5 years A/C 6000 TO 12000 any Un Condition A/C 2500/- to 3000/- Towers A/C Package A/C Units buying only.
95509 53369
11380 9/3 - 10/4

LOANS..LOANS
గృహ, కమర్షియల్ బిల్డింగ్ కొనుట లేదా నిర్మించుట లేదా తనఖాపై, స్థలం, పొలం తనఖాపై, టేకోవర్+టాపాప్, ఇండస్ట్రీస్, ప్రాజెక్ట్స్, స్కూల్స్, హాస్పటల్స్, OD, టర్మ్‌లోన్ ఏదైనా upto 5cr Cibil Problem ఉన్నా ITR లేకున్నా సంప్రదించండి.
79890 77965
11091 10/3 - 11/4

కావలెను
A/C సెల్ షాపులో పనిచేయుటకు యువతీ/యువకులు, సేల్స్‌మెన్స్, సెల్‌ఫోన్లు రిపేరు చేయుటకు మెకానిక్-సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ చేయుటకు కావలెను. జీతం : 6 - 10 వేలు
డాబాగార్డెన్స్, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.
9848292912, 0891-2535609
11509 15/3-22/3

WANTED
బోయ్స్ హాస్టల్ లో ఉండి పనిచేయుటకు భార్యా,భర్తలు కావలెను. తెలుగు చదవడం మరియు వ్రాయటం రావలెను. ఉచిత వసతి+భోజన సదుపాయం కలదు. ఆకర్షణీయమైన జీతం.
99498 30230
95733 16975
11443 10/3 - 17/3

కావలెను
A/C సెల్ షాపులో జాబ్. సేల్స్ హెల్పర్స్‌గా చేయుటకు గర్ల్స్ కావలెను.
వయస్సు : 18-25 సం॥
అర్హత :10th+, జీతం : 6000+కమీషన్
డాబా గార్డెన్స్, వైజాగ్
9848380275, 8074447933
11508 14/3-21/3

A P S R T C
మద్దిలపాలెం డిపో విశాఖపట్నం వాల్వో బస్సులో పనిచేయుటకు బాయ్స్ కావలెను
8247669440, 8332885947
11383 11/3-18/3

BUSINESS OFFER
MLM లీడర్స్‌కు ఆహ్వానం కేవలం రూ.1500/-లతో **గోవా యాత్ర** మరియు ప్రతి రోజూ రూ.400/- నుండి రూ.3000/- ఆపైన రూ.9000/- వరకు సంపాదించుకునే అవకాశం.
www.infitourism.com
85005 09034, 77992 19789
11089 9/3 - 24/3

PLOT FOR SALE
లక్ష రూపాయలకే 100 చ॥గ॥ ఇంటి స్థలం. కొ(20-45) ఎస్.కోట దరి బొద్దాం గ్రామ సమీపంలో కొండగంగుపూడి గ్రామంలో. రిజిస్ట్రేషన్ చార్జీలు అదనం. మార్కెటింగ్ చేయుటకు సంప్రదించవలెను.
B.V. PRASAD
93979 19959
11446 13/3-20/3


SITE FOR SALE
అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, కొండపల్లి వారి వీధిలో గల 807 చ.గ. ల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు.
9393122707, 9247437007
11444 11/3-18/3

BUSINESS OFFER
NBFC (నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ)లో రిజిష్టర్ అయిన NEW SHOP కంపెనీలో కేవలం రూ॥ 1092/-లతో మెంబర్‌షిప్ పొందడం ద్వారా లక్షలు సంపాదించవచ్చు. అందరూ అర్హులే. ఫ్రీ ట్రైనింగ్ కలదు.
9581528420, 7330837549
11096 15/3-22/3

WANTED
Part Time రోజు 4 గం. డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. నెలకు జీతం : 6000/- + కమిషన్
90528 58067
11382 11/3-18/3

ఉద్యోగ అవకాశం
ప్రముఖ కార్పోరేట్ సంస్థలో పనిచేయుటకు మేనేజర్స్/మేనేజర్ ట్రైనీలు కావలెను. ఉద్యోగులు, రిటైర్డ్ పర్సన్స్, వ్యాపార అనుభవం గలవారు అర్హులు. 30+, M/F, Part/Full Time. అధిక ఆదాయం.
9440559401, 8790511431
11510 15/3-16/4

కా వ లె ను
త్వరలో ప్రారంభం కానున్న కంపెనీకు ప్రమోషన్ కొరకు ఏజెంట్లు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళంలో కావలెను.
91107 94412
11445 11/3-18/3



RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING
11094 12/3 - 19/3

ఆర్యవైశ్య యువజన సంఘం
వధూ వరుల పరిచయ మహా వేదిక
తేది : 1-4-2018 ఆదివారం
వేదిక : కళాభారతి ఎ.సి ఆడిటోరియం
మద్దిలపాలెం, విశాఖపట్నం
వివరాలకు సంప్రదించండి :
92468 00766
93931 02766
92475 87818
94401 02899
11082 7/3-22/3

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759
11383 12/3 - 11/4

BUSINESS OFFER
Commodity మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి మీ పెట్టుబడి పై 15% to20 %. ప్రతి నెల సంపాదించుకునే అవకాశం. మినిమం పెట్టుబడి 5000/-
1. FreeTrading A/c with Mobile App
2. FreeTrading & Training
3. 100% Gaurented Returns.
70363 99399
63011 82606
11373 06/03-07/04

మూలికా వైద్యం
అంగస్థంబన లేకపోవడం, సెక్సులో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు వనమూలికా ఔషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చును.
డా॥ సి.హెచ్. రామకృష్ణ
విజయవాడ
84650 56299
11093 12/3-19/3

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో ప్రారంభం కానున్న ఫ్యామిలీ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల సౌత్ ఇండియన్ మాస్టర్లు, వెయిటర్స్ కట్టర్స్ కావలెను
92466 69992
11381 11/3-18/3

కావలెను
పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు **స్టాఫ్** వెంటనే కావలెను.
HP పెట్రోల్ బంక్
శ్రీ కరకచెట్టు పోలమాంబ గుడి ఎదురుగా, పెదవాల్తేరు, వైజాగ్.
98662 76747
88847 44482
11092 11/3-18/3

కావలెను
ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం గల స్టాల్ బాయ్స్, దోస మాస్టర్లు కావలెను.
దొండపర్తి జంక్షన్, వైజాగ్.
95532 26222
11507 11/3-18/3

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768, 8121527999
11432 02/3 -17/3

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలి చేయబడును

97041 91234
11076 2/3-17/3

హోమియో
చర్మ,కీళ్లు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉలిపిర్లు, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్తమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజిస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

పెన్షనర్లకు బంపర్ బొనాంజ


(మొదటిపేజీ తరువాయి)

మంది పెన్షనర్లు లబ్ది పొందనున్నారు. ఒకవేళ ఇది కనుక అమల్లోకి వస్తే, ప్రభుత్వంపై వార్షికంగా రూ.3000 కోట్ల భారం పడనుంది. ఈపీఎస్ కింద కనీస నెలవారీ పెన్షన్ వెయ్యి రూపాయలు ఇవ్వాలని 2014లో కేబినెట్ నిర్ణయించింది. ప్రస్తుతం దీని రెండింతలు చేస్తుండటంతో, ఇక నుంచి కనీసం రెండు వేల రూపాయలను పెన్షనర్లు అందుకోబోతున్నారు. ఈపీఎస్ పెన్షన్ రెండింతలు చేస్తున్న నేపథ్యంలో దీని ఖర్చును, లబ్దిదారుల సంఖ్యను లెక్కించాలని ఈపీఎఫ్ఓను కార్మిక మంత్రిత్వశాఖ ఆదేశించినట్టు సీనియర్ అధికారి చెప్పారు. ఈపీఎఫ్ఓ త్వరలోనే ఈ పెన్షన్‌ను రెండింతలు చేస్తూ తుది నిర్ణయం ప్రకటించనుందని తెలిపారు. ఈపీఎస్-95 కింద 60 లక్షల మంది పెన్షనర్లున్నారు. వారిలో నెలవారీ రూ.1500 కంటే తక్కువ పెన్షన్ తీసుకుంటున్న వారు 40 లక్షల కంటే తక్కువే. వీరిలో కనీసం వెయ్యి రూపాయల పెన్షన్ తీసుకునేది 18 లక్షలు మంది. కనీస నెలవారీ చెల్లింపులను రూ.3000-రూ.7500కు పెంచాలని ఎంతో కాలంగా ట్రేడ్ యూనియన్లు, ఆల్ ఇండియా ఈపీఎస్-95 పెన్షనర్లు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. పార్లమెంటరీ ప్యానెల్ కూడా ఈపీఎస్-95 అసెసీలకు అందించే నెలవారీ కనీస పెన్షన్ రూ.1000ను పెంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిత్యావసరాలు తీర్చేలా సామాజిక భద్రత ప్రయోజనాలుండాలని తెలిపింది. ఈపీఎఫ్ స్కీమ్ కింద సభ్యులైన ఎంప్లాయీస్ ఆటోమేటిక్‌గా ఈపీఎస్ స్కీమ్ కింద ఎన్‌రోల్ అవుతారు.

కావలెను
ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్ సూపర్‌వైజర్స్ దోస మాస్టర్లు కావలెను.
99491 76199
99499 96867
11387 14/3-21/3

NEW BATCH
RRB, GROUP-D, LOCO PILOT ARMY, NAVY, AIRFORCE
Excellent Coaching
Experienced Faculty
HARI COLLEGE
PML Complex 3rd Floor
NAD Jn. VIZAG-27
98483 17625
90000 90431
0891- 2571674
Hostel available
11346 17/2-18/3

హోటల్ V పార్లర్
బుధవారం & ఆదివారం
(పార్శిల్ మాత్రమే)
1 చికెన్ బిర్యానీ
1 మటన్ బిర్యానీ
చికెన్ స్టార్టర్
కేవలం : రూ. 299/-



చైనీస్ కాంబో : రూ. 100/- లకే వెజ్ ఫ్రైడ్‌రైస్ వెజ్ స్ప్రింగ్ రోల్ 250 మి.లీ. కూల్‌డ్రింక్
రూ. 150/- లకే చికెన్‌ఫ్రైడ్‌రైస్ చికెన్ స్ప్రింగ్ రోల్ 250 మి.లీ. కూల్‌డ్రింక్
ఇండియన్ కాంబో : రూ. 230/- లకే వెజ్ బిర్యానీ+2 పుల్కా వెజ్ స్టార్టర్ వెజ్ కర్రీ+ పెరుగు అన్నం
రూ. 299/- లకే చికెన్ బిర్యానీ+2 పుల్కా చికెన్ స్టార్టర్ చికెన్ కర్రీ పెరుగు అన్నం
RTC కాంప్లెక్స్ TO రామాటాకీస్ రోడ్ GVMC జోన్-2 కార్యాలయం ప్రక్కన
వైజాగ్. ఫోన్ : 88865 44961
11097 15/3-31/3

LEASE/RENT
1000 Sft (Square Block) space for Rent/Lease at 3rd Floor, Road Facing @ Navaratna Jewel Square, Next to Vaibhav Jewelers, Dwarakanagar, Visakhapatnam.
Interested may contact :
91332 34447
95422 74447

లీడర్
చదవండి ! చదివించండి!!

కాపాడుతాం!

(మొదటిపేజీ తరువాయి)

శ్రీలంక ఈశాన్య తీరంలోని మన్నార్ దీవి వరకు ఉంది. ఇది సహజసిద్ధంగా ఏర్పడిందని కొందరు వాదించినా.. అదంతా ఉత్తదే అని చాలాసార్లు తేలిపోయింది. అయితే 1990ల్లో అప్పటి భారత ప్రభుత్వం సేతు సముద్రం ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించింది. 1997లో ఈ ప్రాజెక్ట్‌ను ఓకే చెప్పినా 2005లో తుదిరూపు ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా 350 నాటికల్ మైల్స్ దూరం మేర ప్రయాణం తగ్గుతుంది. అయితే ఆ ప్రాజెక్ట్ కారణంగా ఈ రామసేతు నిర్మాణం దెబ్బతింటుంది. దీంతో దీనిని సవాలు చేస్తూ బీజేపీ ఎంపీ సుబ్రమణ్యస్వామి కోర్టుకెక్కారు. అంతేకాదు ఈ రామసేతుకు జాతీయ వారసత్వ సంపద హోదా ఇవ్వాలని కూడా ఆయన కోరుతున్నారు.

ప్రత్యేక హోదా కోసం పోరాడుతాం

(మొదటిపేజీ తరువాయి)

విలేకరుల వద్ద మాట్లాడుతూ త్యాగి ఈ విషయాన్ని వెల్లడించారు. తొలుత బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ప్రత్యేక హోదా అడిగారని, మేము కూడా దానిపై పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. నితీశ్ కుమార్ గత ఏడాది ఆర్జేడీతో పొత్తుకు స్వస్తి పలికి తిరిగి భాజపాతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు మాదిరిగానే బిహార్‌కు ప్రత్యేక హోదా కావాలని నితీశ్ కుమార్ కూడా అడుగుతున్నారు. అక్కడ కూడా నితీశ్ కుమార్‌కు ప్రతిపక్ష పార్టీల నుంచి ఇదే విషయంలో ఒత్తిడి ఎదురవుతోంది. ప్రత్యేక హోదా డిమాండ్ ఏమైందని ప్రశ్నిస్తున్నారు. గతవారం బిహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ నితీశ్ కుమార్‌పై విమర్శలు చేశారు. భాజపాతో చేతులు కలిపి నితీశ్‌కుమార్ బిహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ గురించి మర్చిపోయారని ఆరోపించారు.

పోటా...పోటీగా

అవిశ్వాస తీర్మానాలు

(మొదటిపేజీ తరువాయి)

సజావుగా సాగితేనే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టగలమని స్పీకర్ సుమిత్రా మహాజన్ స్పష్టం చేశారు. ముందుగా వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి గురువారం లోక్‌సభ సెక్రటరీ జనరల్ స్నేహలతా శ్రీవాస్తవకు నోటీసు అందజేసిన విషయం విధితమే. అలాగే టీడీపీ కూడా శుక్రవారం తమ నోటీసులను పార్లమెంట్‌లో అందచేశారు. మరో పక్క రాజ్యసభలోను ఇదే తంతు కొనసాగింది. సభ ప్రారంభం నుండే అరుపులు,కేకలుతో ఎంపీలు గందరగోళం సృష్టించారు. ప్రతి విషయానికి అడ్డుతగులుతూ తమ డిమాండ్లుపై నినాదాలు చేశారు. దీంతో రాజ్యసభ చైర్మన్ ఎం. వెంకయ్యనాయుడు రాజ్యసభను మధ్యాహ్నం 2.30 గంటలకు వాయిదా వేస్తూ ప్రకటించారు.ఒక వైపు ఉభయ సభల్లోను, మరో వైపు పార్లమెంట్ ప్రాంగణంలోను టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ తమ నిరసన కొనసాగిస్తునే వున్నాయి.

వైసీపీకి కాంగ్రెస్ మద్దతు

విభజన చట్టం అమలు విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ వైఎస్‌ఆర్‌సీపీ కేంద్ర ప్రభుత్వంపై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ పార్టీ తమ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి ప్రకటన చేశారు. కాంగ్రెస్‌తో పాటు దేశ వ్యాప్తంగా వున్న తమ మిత్రపక్షాలైన 20 రాజకీయ పార్టీలు అవిశ్వాసానికి మద్దతిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

ఇన్నాళ్లకు చంద్రబాబు

మేల్కొన్నారు

(మొదటిపేజీ తరువాయి)

మేరకు ట్విటర్‌లో స్పందించారు. ఎట్టకేలకు తమ పోరాటాన్ని చూసి దేశంతో పాటు టీడీపీ మేల్కొందని అన్నారు. రాజకీయంగా వేరే మార్గం లేని పరిస్థితుల్లో, తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని టీడీపీ మరో సారి అనుసరిస్తోందని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు, ప్రజాస్వామ్యం సాధించిన విజయం అని ఆయన తెలిపారు. ప్రత్యేక హోదా విషయంలోనూ, ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కులకోసం పోరాటం చేయడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుంటుందని స్పష్టం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే, హోదా విషయంపై గత నాలుగేళ్లుగా ఉలుకుపలుకు లేకుండా ఉన్న టీడీపీ మాత్రం విధిలేని పరిస్థితుల్లో హోదా కోసం పోరాటం మొదలుపెడుతున్నట్లు ప్రకటించింది. ఎన్డీయే నుంచి వైదొలుగుతున్నట్లు, తామే స్వంతంగా అవిశ్వాసం పెట్టబోతున్నట్లు చెబుతోంది. అయితే, నిజానికి టీడీపీ చిత్తశుద్ధే ఉంటే, ఏపీ ప్రజల మేలు కోరుకుని ఉంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇది వరకే ఇచ్చిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తే సరిపోతుంది కదా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పుడు కేవలం ప్రజలకు దూరమవుతామేమోనన్న భయంతోటి, వారి సానుభూతికోసమే తాము కూడా అవిశ్వాసం అంటూ ప్రకటనలు చేస్తున్నారే తప్ప వారికి నిజమైన చిత్తశుద్ధి లేదని సర్వత్రా మాట్లాడుకుంటున్నారు. ఏదీ ఏమైనా ఏదో ఒక రూపంలో ఇన్నాళ్లకు టీడీపీలో కదలిక రావడం.. అందుకు వైఎస్ఆర్ సీపీ ప్రజల మద్దతుతో నిత్యం చేస్తున్న పోరాటం కారణం కావడంతో వైఎస్ జగన్ తాజాగా స్పందించారు.

టీడీపీ, వైసీపీ

కుమ్మక్కయ్యాయి

(మొదటిపేజీ తరువాయి)

ఈ దుస్థితికి కారణమని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. శుక్రవారం జిజిహెచ్ ఆస్పత్రికి చేరుకున్న పవన్ చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నుంచి పవన్ వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రత్యేక అధికారిని నియమించాలని, ప్రభుత్వం స్పందించకపోతే గుంటూరులో బంద్ నిర్వహిస్తామన్నారు. మంత్రులు, బ్యూరోక్రాట్ల ఇళ్లలో ఇలాంటివి జరిగితే మీ స్పందన ఇలాగే ఉంటుందా అని ప్రశ్నించారు. మరోవైపు అతిసారతో మృతి చెందిన వారి సంఖ్య 14కు చేరింది. తాజాగా శుక్రవారం ఉదయం రత్తయ్య అనే వ్యక్తి జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దాదాపు 200 మంది జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.

వైసీపీ అసెంబ్లీకి రావాలి... రానంటే కుదరదు

ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడానికి వైసీపీ అసెంబ్లీకి రావాలని, రానంటే కుదరదన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే హక్కు నాకు ఉంది..., నోటికి వచ్చినట్లు మాట్లాడితే నేను బలంగా మాట్లాడాల్సి ఉంటుందని, ప్రత్యేక హోదాపై ఏపార్టీకి క్లారిటీ లేదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

మీకు భయమేమో.. నాకు కాదు..

తన వెనుక బీజేపీ ఉందని, ఆ పార్టీ నేతల ప్రమేయంతోనే తాను టీడీపీని విమర్శించానని జరుగుతున్న ప్రచారంపై జనసేనాని పవన్ కల్యాణ్ స్పందించారు. మొన్నటి దాకా తనను టీడీపీ మనిషినని అన్నారని గుర్తు చేసిన పవన్ం ఇప్పుడేమో బీజేపీ మనిషినని అంటున్నారని, బొక్కలు, లొసుగులు ఉన్న టీడీపీ వారు కేంద్రానికి భయపడతారేమో తప్ప, తాను ఎవరికీ భయపడబోనని, తలొగ్గనని స్పష్టం చేశారు. ఈ మేరకు తన ట్విట్టర్ ఖాతాలో పవన్ ఓ ట్వీట్ ఉంచారు. శుక్రవారం ఉదయం పవన్ పెట్టిన ఈ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. దీనికి రీ ట్వీట్లు కూడా వందల సంఖ్యలో వస్తున్నాయి.

అమీ.. తుమీ...

(మొదటిపేజీ తరువాయి)

వుందని, ఆ అవకాశం లేకుండా టీడీపీయే స్వతహాగా అవిశ్వాసానికి నోటీసులు ఇద్దామంటూ యూ టర్న్ తీసుకోవడం గమనార్హం. లోక్‌సభ,రాజ్యసభల్లో కేవలం ఐదుగురు సభ్యులు సంతకాలు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి 16 మంది సభ్యుల బలమున్న టీడీపీ మద్దతు ఇవ్వడం సరికాదని, అందువలన టీడీపీయే ఆ బాధ్యతలను తీసుకోవడం సబబు అని పొలిట్‌బ్యూరో భావించింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయం దేశవ్యాప్తంగా పలు ప్రాంతీయ పార్టీలు సానుభూతి తెలుపుతున్నాయని,అదే సందర్భంలో కేంద్ర ప్రభుత్వంపై కూడా అసమ్మతి పెరిగిందని, ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఎంపీలు కలిసివచ్చే అవకాశం వుందని, అందువలన ఇప్పుడు ప్రవేశపెడుతున్న అవిశ్వాసానికి అత్యంత ప్రాధాన్యత వుందని టీడీపీ బలంగా నమ్ముతోంది.

జగన్,పవన్‌ను ఎరవేసి కేంద్రం డ్రామా

కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనదైన శైలిలో మోదీ, జగన్, పవన్‌పై దుమ్మెత్తిపోశారు. రాష్ట్ర ప్రజలకు, టీడీపీకి తీరని అన్యాయం చేసిన బీజేపీ ఇప్పుడు రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు, టీడీపీపై బురద చల్లేందుకు ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో రోజుకొక డ్రామా ఆడిస్తూ కుట్ర చేస్తోందని చంద్రబాబు దుయ్యబట్టారు.ఏపీకి ప్రత్యేక హోదాను ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్టు తనకు తెలిసిందని, అయితే, అది వైకాపా, జనసేన చేసిన నిరసనలు, కేంద్రంపై తెచ్చిన ఒత్తిడి కారణంగానే ఇస్తున్నట్టు ప్రజలను మభ్య పెట్టి రాజకీయ లబ్ధి కోసమని మోదీ కుట్ర చేస్తున్నారన్నారు. వైకాపాకు సహకరిస్తానని పవన్ చెప్పినట్లు తిరుపతి ఎంపీ వరప్రసాద్ చేసిన వ్యాఖ్యలను సీఎం ఈ సందర్భంగా గుర్తుచేశారు. కుట్రకు ఇంతకన్నా సాక్ష్యం ఏం కావాలని ప్రశ్నించారు. వైసీపీ ఎంపి విజయసాయి రెడి పీఎంఓ చుట్టూ ప్రదక్షిణలు చేయడమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యమన్నారు.వారిని ప్రజాకోర్టులో నిలబెడతామని, వాస్తవాలు అందరికీ అర్ధమయ్యేలా తెలియచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.


అవిశ్వాసంపై టీడీపీ నోటీసులు

న్యూఢిల్లీ: టీడీపీ పొలిట్‌బ్యూరో నిర్ణయం మేరకు తెలుగుదేశం పార్టీ శుక్రవారం అవిశ్వాస తీర్మానానికి స్పీకర్‌కు నోటీసులు అందచేసింది. నోటీస్‌పై సోమవారం 54మంది ఎంపీలతో సంతకాలు చేయించనున్నట్లు ఎంపీలు తెలిపారు. టీడీపీపై కుట్ర జరుగుతోందని, ప్రజలను అవమానించేలా కేంద్రం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ కారణంగానే ఎన్డీఏ నుంచి వైదొలగాల్సి వచ్చిందని వారు స్పష్టం చేశారు. ఏపీ హక్కుల కోసం పోరాడుతామని టీడీపీ ఎంపీలు స్పష్టం చేశారు.

CHANGE OF NAME
I, **KADIRI BANGARUTHALLI** (Old Name) D/o. **KADIRI. APPANNA** Residing at D.No. 59-19-18/A, Harijana Street, Malkapuram Visakhapatnam-530011 have been changed my Name shall be henceforth known as **TEDDU SWARNA KUMARI** (New Name) W/o. **TEDDU. YELLAJI RAO (LATE)** The Andhrapradesh Gazette Published by Authority Part-II Extra ordinary. G.1128, Date-10-03-2018
11449 one day

TODAY CLASSIFIEDS

కావలెను
మా సంస్థలో పనిచేయుటకు తెలుగులో ధారాళంగా మాట్లాడే అమ్మాయిలు, చేతి వ్రాత అందంగా వ్రాయగలిగే అబ్బాయిలు అర్జెంటుగా కావలెను.
93916 66266
11389 16/3-23/3



11386 13/3-14/4

కావలెను
ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన
- సౌత్ ఇండియన్ నాన్‌వెజ్ కుక్స్
- కెప్టెన్స్
- వెయిటర్స్ మరియు
- బాయ్స్

కావలెను.
రామ్‌నగర్, వైజాగ్.
76740 13315
11388 16/3-23/3

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

ఆల్ హాస్టల్స్ డైలీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రయూనివర్సిటీ ఆల్ హాస్టల్స్ డైలీ వర్కర్స్ గత ఏడాది సెప్టెంబర్ నెలలో హాస్టల్ ఎంప్లాయిస్ వారితో కలిసి ఎన్ఎంఆర్ ఉద్యోగులుగా గుర్తించాలని ఛలో రిజిస్ట్రార్ ఆఫీస్ నిరసన కార్యక్రమం నిర్వహించి రిజిస్ట్రార్‌కి ఉద్యోగుల ప్రధాన సమస్యలు తెలియజేశారు. అయితే రెండు నెలల కాల వ్యవధిలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఓ అప్పారావు, అధ్యక్షులు ఎ. చంద్రశేఖర్‌రెడ్డి, సెక్రటరీ ఎం. సుభాని, పి. సత్యనారాయణ, సీహెచ్. గణరమేష్, కె. మోహనరావు, డి. అచ్చిబాబు, బి. రమణ, ఇల్లపు శ్రీను, పి. లక్ష్మి చంద్ర, కె. కాశీ, ఇ. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
శనివారం 17-3-2018

18న జర్నలిస్టుల ఉగాది సంబరాలు

జీవో 39 విడుదల హర్షనీయం
ఎన్నికల లోపే గృహమంజూరు ప్రక్రియ పూర్తిచేయాలి
వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(ఏపిడబ్ల్యుజెఎఫ్), ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18న వైశాఖి జల ఉద్యాన వనంలో శ్రీ విలంబి నామ సంవత్సర ఉగాది సంబరాలను నిర్వహిస్తున్నట్లు ఏపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలిపారు. శుక్రవారం ఉదయం విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనుబాబు మాట్లాడుతూ 18న శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే ఉగాది సంబరాలకు రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా, జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవానీ, విశిష్ట అతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ లు హాజరవుతున్నట్లు వెల్లడించారు. వీరితో పాటు ఆత్మీయ అతిధులుగా ఏ యూ వీసీ ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావు, సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జి.ఎస్.ఎం.రాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టపల్లి హనుమంతరావు లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఉగాది సంబరాల సందర్భంగా పంచాంగ శ్రవణం, ఉగాది కవితలు, సాంస్కృతిక కార్యక్రమాలు తో పాటు లక్కీ డీప్ ,పంచాంగాల పంపిణీ ఉంటుందని వెల్లడించారు. ఈ నెల 15వ తేదీన జర్నలిస్టు ట్రిబుల్ బెడ్ రూంల గృహాల మంజూరుకు ప్రభుత్వం కమీటీ వేసీ జీవో విడుదల చేయడం హర్షణీయ మన్నారు. ఎన్నికల జరగక ముందే జర్నలిస్టు ఇళ్ళ కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల సాధన పై వెనక్కి తగ్గే యోచన లేదని అన్నారు. మెడికల్ పరంగా కానీ, గృహ వసతి విషయంలో కానీ ఇతర విషయంలో కానీ తాము జర్నలిస్టుల తరుపున ఉంటామని పేర్కొన్నారు. ఇప్పటికే తాము పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్ లో కూడా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు పి.నారాయణ్, కార్యదర్శి ఎస్.అనురాధ, కోశాధికారి ఏ.సాంబశివరావు, ఏపీబీజేఏ నగర అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొట్టిశ్రీ రాముల దీక్ష ఫలితమే ఆంధ్రరాష్ట్ర అవతరణ

వీసీ జీఎస్ఎన్ రాజు



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: అమర జీవి పొట్టి శ్రీరాములు దీక్షా ఫలతమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ అని పేర్కొన్నారు సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. ధర్మ శక్తి నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఎంవీపీ కాలనీ సెక్టార్-3, షిరిడి సాయి పార్క్ లో అమర జీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానిక వీసీ ముఖ్య అతిధిగా హాజరై పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆయన మృతి చెందిన మూడు రోజులకు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రకటించిందని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను పానంగా పెట్టిన మహానీయుడు అని కొనియాడారు. గౌరవ అతిధి వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తమిళనాడు లో తెలుగు వాళ్ళు కలసి వున్నప్పుడు మనలను రెండో తరగతి పౌరులుగా చేసేవారని, చాలా అవమానాలకు గురి చేశారని చెప్పారు. ఈ సమయంలో పొట్టి శ్రీరాములు తెలుగు వాళ్లకు ప్రత్యేక రాష్ట్రం కావాలని దీక్ష కొనసాగించారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు ఆయన ప్రాణత్యాగం చేసి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయనకు మనం జీవితాంతం రుణపడి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా పార్కులో తులసి మొక్కలను నాటారు.స్కూల్ విద్యార్థులకు చాకలెట్లను పంచారు.అనంతరం జిఎస్ఎన్.రాజు, గంట్ల శ్రీనుబాబులకు అసోసియేషన్ ప్రతినిధులు శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళావేదిక అధ్యక్షుడు నందూరి రామకృష్ణ, అసోసియేషన్ అధ్యక్షుడు వైఆర్ఎస్ఎస్ కుమార్, కార్యదర్శి రంగనాధ్ తదితరులు పాల్గొన్నారు.

మేనేజ్‌మెంట్ విభాగంలో హెచ్ఆర్ వ్యవస్థ కీలకం

మాజీ డీజీపీ సాంబశివరావు



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: మేనేజ్‌మెంట్ విభాగంలో హెచ్ ఆర్ వ్యవస్థ చాలా కీలకమైన విభాగం అని మాజీ డీజీపీ, గంగవరం పోర్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి సాంబశివరావు అన్నారు. ఈ మేరకు మర్రిపాలెం ఆర్ అండ్ బి కూడలి వద్ద మారియట్ హోటల్లో నిర్వహించిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపిఎం) వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగులను ప్రోత్సహించే విధంగా మేనేజ్‌మెంట్ విభాగం ఉండాలని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా పోలీస్ శాఖలో ఉండగా ఉద్యోగులకు అవార్డులు ఇవ్వాల్సిన పరిస్థితిలో విదేశీ వ్యక్తుల పేరుతో ఇచ్చేందుకు తాను ఇష్టపడలేదని కొత్తగా ఏబీసీడీ పేరుతో అవార్డులు ఇచ్చానని గుర్తుచేశారు. ఏబీసీడీ అంటే అవార్డ్ ఫర్ బెస్ట్ క్రైం డిటెక్షన్ అని వివరించారు. ఇప్పుడు గంగవరం పోర్టు సీఈఓగా బాధ్యతలు తీసుకున్న తర్వాత గంగా పురస్కారాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని దీని ద్వారా ఉద్యోగులను ప్రోత్సహించి నూతన ఉత్తేజాన్ని కలిగించాలన్నదే తమ ప్రయత్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐపిఎం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఎం రావు, అధ్యక్షుడు బి మురళీధర్ రావు, ఆర్ఐఎన్ఎల్ దేబాషిష్‌రాయ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉగాదికి ఉత్తమ పురస్కారాలు అందిస్తాం

గాజువాక : న్యూస్‌లీడర్: శ్రీ బాల గౌరీ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సమాజీక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేతలకు ఉగాది ఉత్తమ పురస్కరాలు అందించేందుకు సిద్ధం చేసినట్లు ట్రస్టు గౌరవ అధ్యక్షులు దొడ్డిరమణ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విలేకర్ల సమావేశంలో ట్రస్టు సభ్యులు మాట్లాడారు. వచ్చిన ధరఖాస్తుల్లో పరిశీలించి ఉత్తమ సేవకులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఉత్తమ ఉగాది పురస్కరాలను 23 మందికి అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఉత్తమ జర్నలిస్టుగా విజెఎఫ్ ప్రెసిడెంట్ గంట్ల శ్రీనుబాబు, ఉత్తమ రిజిస్ట్రర్‌గా కె ఆనందరావు,ఉత్తమ ట్రాఫిక్ సిఐ టి లక్ష్మి, ఉత్తమ వైధ్యాధికారిగా డాక్టర్ హేమలత, ఉత్తమ పబ్లిక్ హెల్త్ ఆఫీసరుగా జీవియంసి ఎయం హెచ్ఓ జయరాం, ఉత్తమ బాల నటుడుగా నీరుకొండ పూర్వేష్ లతో పాటుగా మరికొంత మందిని ఎంపిక చేయడం జరిగిందని, ఎంపిక చేసిన వారందరికీ ఈ నెల 18వ తేదీన ఉగాదినాడు ట్రస్టు ఆద్వర్యంలో పురస్కారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా ప్రజలకు దగ్గరగా ఉంటూ సమస్యలు పరిస్కరించడంలో కీలక పాత్రలు పోషిస్తున్న అదికారులకుకూడా ఉగాది పురస్కరాలు అందించడం జరుగుతుందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు నాగేశ్వరరావు, మంత్రి మంజుల, ప్రధాన సలహాదారు విళ్ళారాం మోహాన్ కుమార్ పాల్గోన్నారు.

ధనవంతులకు ధీటుగా పేదలకు ఇళ్లు నిర్మాణం

అసెంబ్లీలో ఎమ్మెల్యే గణబాబు



దాబాగార్డెన్స్,న్యూస్ లీడర్:ధనవంతులు ఈర్షపడేలా తెలుగుదేశం ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు నిర్మాణం చేపడుతోందని,అందువలన గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు వస్తోందని విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి. గణబాబు అసెంబ్లీ సమావేశాల్లో పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీలో పశ్చిమ ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోనే 5వేల 700 ఇళ్ళు కేటాయించడం జరిగిందన్నారు. సొంత భవనాలు ఏ విధంగా నిర్మించుకుంటామో అంతే శ్రద్ధతో పేదల గృహాలను నిర్మిస్తున్నట్టు తెలిపారు.గతంలో ఎప్పుడు లేని విధంగా గ్రానైట్‌లు, పుట్టితో సహా చాలా అందంగా నిర్మిస్తున్నామని చెప్పారు.స్లమ్స్‌ను క్లియర్ చేస్తున్న నేపథ్యంలో 700 ఇళ్ళు నాన్‌కాలనీలో మంజూరు అయ్యాయని, తక్షణమే అవి నిర్మాణం చేసి త్వరలోనే పేదలకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన గ్రూప్ హౌస్‌లు రిపేరు కు వచ్చాయని, వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు 10వేల చొప్పున నిధులు మంజూరు చేశారని, ద్వాని ద్వారా గ్రామాల్లో రిపేర్లు జరుగుతున్నాయన్నారు. కానీ అర్బన్‌లో వచ్చేటప్పటికి హౌసింగ్ డిపార్ట్‌మెంట్ రిపేరు చేయాలా? వేరొకరితో చేయాలా? అన్న సందేహంలో గత ఏడాది నిధులు మంజూరు అయిన సరే నగరంలో డ్రైనేజ్ రిపేర్లు జరగడం లేదని స్పీకర్ దృష్టికి తీసుకువెళ్ళారు. విశాఖలో లక్షకు పైగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు పెట్టుకున్నారని, గతంలో హౌస్ గురించి అప్లై చేసుకున్న వాళ్ళు, ఆ ఇంట్లో వుండకపోవడం, అలాగే గృహాలు మంజూరు అయ్యి వాటిని వేరొకరి అమ్ముకుని మళ్లీ ధరఖాస్తులు పెట్టుకోవడం వలన ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు నమోదు అవుతున్నాయన్నారు. వాటిని పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు చేరవేయాలన్నారు. అలాగే విశాఖలో ఆంధ్రమెడికల్ కళాశాల విద్యార్థులు (జూడాలు) 7 రోజులుగా సెమ్మె చేస్తున్నారని, వారిని ప్రధాన డిమాండ్‌లైన రిజస్ట్రేషన్, స్టై ఫండ్‌లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. వైద్యశాఖపరంగా అక్కడ వున్న జూడాలు సమన్వయం లోపంతో సమ్మె ఇంకా కొనసాగుతుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, తక్షణమే దీక్ష విరమింపజేసేవిధంగా నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీలో పేర్కొన్నారు.


మోడీతో కుమ్మకైతే పవన్‌కి గుణపాఠం తప్పదు



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రయోజనాలపై ద్రోహం చేసిన ప్రధాని మోడీతో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కుమ్మకు అయితూ తగిన గుణపాఠం తప్పదని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ హెచ్చరించారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లాడుతూ నాడు ప్రజారాజ్యం పెట్టి ఎందరో అమాయక అభిమానులు జీవితాలతో ఆడుకున్న పవన్ నేడు ప్రశ్నిస్తానని చెప్పి జనసేనా పార్టీ పెట్టి మళ్ళి అభిమానులను, ప్రజలను మభ్బిపెట్టడం సరికాదన్నారు. నాడు ప్రజారాజ్యం పార్టీ పేరుతో ఓట్లు చీల్చి టీడీపీని దెబ్బతీశారని, అదే తరహాలో ఇప్పుడు పావులు కదుపుతున్నావని ఆగ్రహాం వ్యక్తం చేశారు. సినిమా డైలాగులకు ఫ్యాన్స్ సంతోషపడతారేమో గానీ కడుపు మంటతో వున్న ఆంధ్రులు సమ్మతించరని ఎద్దేవా చేశారు. తక్షణమే ఏపీ ప్రయోజనాలపై అమర నిరహార దీక్షకు దిగాలని హితవు పలికారు. సమావేశంలో ఎల్లపు ఈశ్వరరావు, ఎం.జగదీశ్వరరావు, ఎల్. కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికారినికి కృషి

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: బీసీలకు రాజ్యాధికారం తీసుకురావాడానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు.అవకాశం ఇవ్వని తరుణంలో పార్టీని సొంతగా స్థాపించడానికి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.అగ్రకులాలను బీసీల్లో చేర్చడం బీసీలకు అన్యాయం చేయడమేనన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 340 ప్రకారం బీసీలుగా చేర్చాలంటే చట్ట సవరణ చేయాల్సి వుంటుందన్నారు. అలా సవరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. బీసీలకు క్రిమిలేయర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



రాజకీయ అధికారం కోసం పోరాటం చేసేందుకు సిద్దం కావాలని పిలపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడు బుగత నర్సింగరావు, జిల్లా కన్వీనర్ కోరుకొండ శ్రీనువాస్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు క్రాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీనివాస్, గొలగాని కిషోర్ కుమార్, కామన వెంకట సుబ్బారావు, రాజగిరి ఉదయగౌరీ, దేవర సునందాదేవీ, వి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ర్యాంపులు, పుట్‌పాత్‌లుకు మరమ్మత్తు చేయండి



విశాఖపట్నం, న్యూస్ లీడర్: బీలో రోడ్లు, పుట్ పాత్‌లపై చెత్తా చెదారాలు లేకుండా మరింత పరిశుభ్రంగా ఉంచాలని జివియంసి కమిషనర్ హరి నా రాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన లో భాగంగా శుక్రవారం ఆయన ఫాంబీచ్ హొటల్ నుండి స్పెన్సర్స్ వరకు బీచ్‌లో పర్యటించి పలు సూచనలు చేశారు. పుట్‌పాత్‌లు, ర్యాంపులు పాడయిన చోట మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. బీచ్ వెండర్స్ పుట్‌పాత్‌లను సక్రమంగా వినియోగించుకోవాలని, పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. బీచ్ లోపల రాళ్ళు, రప్పలు లేకుండా ఏరి వేయాలని కోరారు. బీచ్‌కు వచ్చే సందర్శకులు, పర్యాటకులను ఆకట్టు కోనేలా చూడాలని పేర్కొ న్నారు. పారిశుధ్యాన్ని దినచర్యగా, ప్రణాళికా బద్ధంగా నిర్వహిం చాలని కోరారు. బీచ్ పారిశుధ్యంపై అవగాహన కల్పించడానికి వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులను సమావేశ పరచాలని పేర్కొన్నారు.

ప్రత్యేక హోదా సాధించేవరకు ఉద్యమిస్తాం

పార్టీల పున:నిర్మాణాలకి డ్రామా
ప్రజల పావులుగా వాడుకుంటున్న నేతలు



దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ప్రత్యేక హోదా అంశాన్ని రాజకీయ పార్టీల నేతలు పున:నిర్మాణాలకు వాడుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జి.ఏ. నారాయణ రావు ఆరోపించారు. శుక్రవారం ఉదయం విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెూదా కోసం పోరాటం కంటే రాజకీయ నేతలు ఒకరి పై ఆరోపణలు చేసుకోవడమే ఎక్కువైందన్నారు. ప్రత్యేక హెూదా సాధన కోసం తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. రాజకీయ పార్టీలు తమ వ్యూహాత్మక ఉచ్చులో ప్రజలను పావులుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు మాయమాటలు చెప్పి, తమ సొంత ప్రయోజనాల కోసం పాకులాడుతున్న నేతల నిజ స్వరూపాలను ప్రజలు గమనించాలని అన్నారు. ప్రత్యేక హెూదా సాధన కోసం శాంతియుతంగా , ప్రజా జీవనానికి అంతరాయం కలిగించే విధంగా కాకుండా, ఆరోగ్యకరమైన విధంగా నిర్మించే పోరాట సమితి కార్యక్రమాలకు, ఉద్యమాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. త్వరలో తాము రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. కళాకారులు,మేధావులు, ప్రజలతో నూతన ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. ఈ మేరకు విలేకర్ల సమావేశం ముందు కళాకారులతో సాంస్కృతిక నృత్యాలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి నగర అధ్యక్షుడు పి.యుగంధర్, వైపాడ అరుణబాబు, వర్మ, అడపా నరసింహామూర్తి, బి. రాజు, పి. మురళీకృష్ణ, సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

18న గవర ప్రతినిధుల సభ

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: మిని ప్రపంచ గవర ప్రతినిధుల సభ ఈ నెల 18వ తేదీన సిరిపురం ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో నిర్వహించనున్నట్లు గవర ప్రపంచం ఛైర్మన్ ఏవీ. రమణ తెలిపారు. డాబాగార్డెన్స్ దరి కార్యలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు కార్యక్రమం మొదలవుతుందన్నారు. ఈ సంస్థ గవర కుటుంబీకులతో ఏర్పడిన స్వచ్ఛంద సంస్థఅని అన్నారు. దీని ద్వారా గవర జాతీయులతో పాటు సమాజానికి సేవ చేయలన్నా ఉద్ధేశ్యంతో ప్రారంభైంద న్నారు. గవర జాతీయులలో ఐక్యమత్య చాటుకునేందుకు ఒకరికొకరు



పరస్పర సమాచారాలు అందించుకునేందుకు గవర కార్డులను ముద్రించి యిప్పటికి 27వేల మందికి అందజేశామన్నారు. అలాగే గ్రూప్ డీ నుండి గ్రూప్ ఏ కు గవరీయులను చేర్చుతామని చంద్రబాబు ఇచ్చిన హామీను నేరవేర్చాలన్నారు. ఇతర జాతులవారికి ఆదర్శంగా వుండేవిధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఇప్పటకు జరగనున్న సభకు వివిధ జిల్లాలు, రాష్ట్రాల నుండి ప్రతినిధులు వచ్చారన్నారు.

విశాఖను ఫార్మాహబ్‌గా తయారు చేస్తాం

డైరెక్టర్ జనరల్ ఫార్మాసిటికల్ రవి ఉదయ్‌భాస్కర్



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: ఇండియన్ డ్రగ్ మ్యాన్ ఫ్యాక్చర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో మర్రిపాలెం ఆర్అండ్‌బి కూడలి ఫెయిర్ ఫీల్డ్ మారేట్ హోటల్‌లో సెమినార్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ జనరల్ ఫార్మాసిటి కల్ రవి ఉదయ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో నాణ్యత ప్రమాణాలను ఔషధ తయారీలో పెంపొందించేందుకు ఈ వేదిక ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఔషధాల తయారీకి విదేశాల నుండి ముడి సరు కులు 70% శాతం ఇంపోర్ట్ చేసుకున్నామని పేర్కొన్నారు. కానీ ఈ ముడిసరుకులు మన దేశంలోనే కూడా ఉన్నాయని కొన్ని పరిశోధనల అనంతరం మూడు సరుకులను మన తయారు చేసుకుని నాణ్యత ప్రమాణాలను పెంపొందించుకుని ప్రపంచ (డబ్ల్యుహెచ్‌ఓ) పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ సెమినార్ నిర్వహించామని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద కంపెనీలైన 8 కంపెనీలు ఔషధాల తయారీలో అగ్రగా మిగా ఫార్మాసిటీ కంపెనీలు ఉన్నప్పటికీ ఇప్పుడున్న ప్రమాణాల దృష్ట్యా షెడ్యూల్ ఎం నుండి నాణ్యత ప్రమాణాలతో ఔషధ కేంద్రాలు తయారు చేయుటకు విశాఖ హబ్ తయారు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఔషధాల తయారీలో ఆస్ట్రేలియా జపాన్ యూరోప్ అమెరికా తదితర దేశాలకు మన విశాఖ మన ఔషధాలను ఎక్స్‌ఫర్ట్ ఇండియా నుండి ఎక్స్‌ఫర్ట్ చేస్తున్నా మని అయితే వాటి నాణ్యత ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని కూడా ఆ ఔషధాలను నాణ్యత వ్యత్యాసం లేకుండా ఇక్కడ ప్రజలకు అందించు లక్ష్యంగా ఈ ఔష ధాలను తయారు చేస్తామని పేర్కొన్నారు.

భవిష్యత్తులో ఈ ఔషధాల తయారీ కేంద్రంను అత్యున్నత నాయిక ప్రమాణాలతో భారీ స్థాయిలో విశాఖలో ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొన్నారు. కనుక ప్రతి ఒక్కరూ ఫార్మాసిటీ కంపెనీ ప్రతినిధులు విద్యార్థులు తోడ్పడాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిటీ ప్రతినిధులు డైరెక్టర్ జనరల్ డిసిఏ జాయింట్ ఆంధ్రప్రదేశ్ రవిశంకర్, క్వాలిటీ రెగ్యులర్ మదన్ మోహన్ రెడ్డి మరి వివిధ సంస్థ ప్రతినిధులు మెడికల్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ యోగబట్టి ప్రారంభం



గాజువాక : న్యూస్‌లీడర్ :బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం గాజువాక శాఖ ఆద్వర్యంలో 21 రోజుల పాటు యోగబట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ సూచికమని గాజువా వర్తక సంఘం అధ్యక్షులు తిప్పల చిన అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉగాదిని పురస్కరించుకోని ఈ నెల 16వ తేదీ నుండి వచ్చేనెల5వ తేదీ వరకూ 21 రోజుల పాటు యోగ బట్టిని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . యోగ బట్టిలో మనస్సు ప్రశాంతం, క్షణికావేషాలు తొలగించుకోని జీవితంలో చక్కని జీవనాన్ని అలవర్చుకునేందుకు చక్కని వేదికగా యోగబట్టి నిలుస్తుందని తెలిపారు. యోగాను దినచర్యలో బాగంగా ముందుకు తీసుకోని వెళ్ళేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు.బ్రహ్మకు మారీస్ సంస్ద చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలను చక్కని ఆరోగ్యవతులుగా తీర్చి దిద్దేందుకు వేదిక అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ శాఖ ఇంచార్జ్ బికె మమత, బికె విజయలక్ష్మి, బికె సత్యవతి, బికె అప్పల నర్శమ్మ, బికెనాయుడు, పాలరమణ, రామారావు, సభ్యులు పాల్గోన్నారు.

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం
శుక్లపక్షం

అమావాస్య సా. 6:42 వరకు
పూర్వాభాద్ర రా. 7:34 వరకు
వర్జ్యం (మర్నాడు సూ.ఉ.ముందు)
తె. 5:20 నుండి
దు.ము.ఉ.5-53 నుండి 7-53 వరకు
రా.కా.ప. 8-56 నుండి 10-43 వరకు

బీజేపీ దిద్దుబాటు చర్యలు

ఈశాన్య రాష్ట్రాలలో జయపతాకను ఎగరవేసిన బిజెపి బెంగాల్‌లో కూడా తన తడాఖా చూపిద్దామనుకుంటోంది. 2019 పార్లమెంటు ఎన్నికల లో 25 పార్లమెంటు సీట్లు గెలవడం లక్ష్యంగా పెట్టుకుని వ్యూహాలు రచి స్తోంది. మమతా బెనర్జీ బిజెపికి దాసోహమనక పోవడంతో, ప్రాంతీయ పార్టీల ఫ్రంట్ ఏర్పడితే దానిలో చురుకైన పాత్ర వహిద్దామని ఉవ్వి ళ్లూరడంతో ఆమెను కట్టడి చేయడానికి సర్వయత్నాలు చేస్తున్నారు. ఒకప్పుడు బెంగాల్‌లో బిజెపికి నిలవనీడ ఉండేది కాదు. అలాటిది యీనా డు తృణమూల్ తర్వాత ద్వితీయస్థానంలో లెఫ్ట్ పార్టీలను తోసిరాజని, బిజెపి నిలబడుతోంది. ఆగస్టులో జరిగిన స్థానిక ఎన్నికలలోనే కాదు, యిటీవల జరిగిన అసెంబ్లీ ఉపయెన్నికలలో కూడా ఆ విషయం రుజువైం ది. హిందూత్వ శక్తులను ఏకం చేసి, మమతను ముస్లిం అభిమానిగా చూపించి, మతపరంగా ఓట్లు చీల్చి లాభపడదామనే ఉద్దేశంతో బిజెపి వివాదాలను రగులుస్తోంది. తృణమూల్ కార్యకర్తలు, బిజెపి కార్యకర్తలు హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారు. నిజానికి హింస బెంగాల్ రాజకీయాల్లో సర్వసాధారణం. కమ్యూనిస్టు, కాంగ్రెసు, తృణమూల్ ముగ్గురూ హింసకు పాల్పడినవారే. ఇప్పుడు కొత్తగా బిజెపి వచ్చి చేరింది. వీటిని పార్టీపరమైన విభేదాలుగా చూడకుండా మోదీ సర్కారు ప్రభుత్వపరంగా ప్రతిచర్యలు తీసుకుంటోంది. జనవరి 12న వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి ర్యాలీలు నిర్వహించబోతే మమత సర్కారు అనుమతి యివ్వలేదు. గతంలో జరిగిన ర్యాలీలు హింసాత్మకంగా మారిన దృష్టాంతాలున్నాయి. దాంతో బిజెపి, తృణమూల్ కార్యకర్తల మధ్య ఘర్షణలు జరిగి, తృణమూల్ కార్యకర్తలు బిజెపి కార్యాలయాలపై దాడి చేశారు. దానికి ప్రతిక్రియ చేయాలనుకుంది బిజెపి హై కమాండ్. బెంగాల్ గ్లోబల్ బిజినెస్ సమావేశం కలకత్తాలో జనవరిలో జరిగింది. దానికి కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ హాజరు కావలసి ఉంది. అతను గైరుహాజ రయ్యాడు. విదేశీ పెట్టుబడిదారులకు యిది తప్పుడు సంకేతాలను పంపు తోందంటూ మమత మండిపడింది. బిజెపికి మూలబలం ఆరెస్సెస్ క్యాడర్. దేశంలో కొన్ని చోట్ల మాత్రమే అది బలంగా ఉంది. అక్కడ బిజెపి సులభంగానే విస్తరిస్తోంది. కానీ తక్కిన అనేక రాష్ట్రాలలో బిజెపికి నాయ కులు లేరు. అర్జంటుగా దేశాన్ని కాంగ్రెస్ ముక్త్ భారత్‌గా మార్చేయాలన్న ఆత్రంతో బిజెపి తనకు బలం లేని చోట్ల యితర పార్టీల నుంచి నాయకు లను లాక్కుని, ఆ ఫిరాయింపుదారులతో పార్టీని విస్తరిద్దామని, ప్రభుత్వా లను ఏర్పరుద్దామని చూస్తోంది. వారందరూ కాంగ్రెసు లేదా యితర పార్టీల సిద్ధాంతాలతో పెరిగినవారే. బిజెపి మౌలిక సూత్రాలను నిన్నటిదాకా ఎదిరించినవారే. అయినా బిజెపి కండువాలు కప్పుకుని తమ పాత సంస్కృ తిని దీనికి అంటగడుతున్నారు. మమతా బెనర్జీకి కుడిభుజంగా ఉంటూ వస్తున్న ముకుల్ రాయ్‌ను బిజెపి గత నవంబరులో తమ పార్టీలోకి దిగు మతి చేసుకుంది. అమిత్ షాకు బూత్ స్థాయి మేనేజ్‌మెంటుపై మక్కువ ఎక్కువ. తక్కిన పార్టీలకు తమ ఓటర్లను బూత్‌లకు తెప్పించే సత్తా లేకపో వడం వలన బిజెపి వ్యతిరేక భావాలు ఓట్లగా తర్జుమా కావటం లేదు. బిజెపి వారు పన్నా ప్రముఖ్ పేరుతో రాష్ట్రమంతటా కొందరిని నియ మిస్తారు. వాళ్లు ఒక్కోళ్లు 500 ఓట్లు పడేట్లా చూడాలి. బెంగాల్‌లో 77 వేల బూత్‌లు ఉన్నాయి. వారికి పన్నా ప్రముఖ్‌లను నియమించే పని అమిత్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ ఘోష్‌కు అప్పగించాడు. కానీ అతను అంతమందిని పోగేయలేక పోయాడని 2017 సెప్టెంబరులో కలకత్తాకు వచ్చినపుడు అమిత్‌కు అర్థమైంది. అప్పుడు అమిత్ చూపు ముకుల్‌పై పడింది. బూత్ మేనేజ్‌మెంట్‌లో దిట్టయైన అతను కాంగ్రెసు పార్టీలో ఉంటూ వచ్చి, తృణమూల్ అధికారంలోకి వచ్చాక 2011లో ఆ పార్టీలో చేరాడు. అప్పట్నుంచి మమతకు ఆప్తుడిగా వుంటూ, ఆ పార్టీ తరపున బూత్ మేనేజ్‌మెంటును పటిష్టపరిచాడు. ముకుల్ రాయ్ తమ పార్టీలోకి రావడం బెంగాల్ బిజెపి నాయకులకు యిష్టంగా లేదు. మమతా ఆర్థిక నేరాలలో ముకులే సూత్రధారి అని 2014 పార్లమెంటు ఎన్నికల సమ యంలోనే కాదు, మూడేళ్లగా బిజెపి హోరెత్తించింది. అతన్ని ఝాడిస్తే మమతను జైలుకి పంపడం సులభమని అనేక ర్యాలీలలో సీనియర్ బిజెపి నాయకులు అనేకసార్లు ప్రకటించారు. అలాటిది ఇప్పుడతను పెద్ద మొనగాడంటూ పార్టీలోకి ఎఱ్ఱ తివాచీ వేసి పిలుచుకు రావడమేమిటని దిలీప్ ఘోష్ ఘోష. అతనికి ఆరెస్సెస్‌తో బాటు బెంగాల్‌కు కేంద్ర బిజెపి పరిశీలకుడు కైలాస్ విజయవర్గీయా మద్దతు కూడా ఉంది. 'ముకుల్‌ను ఒళ్లో పెట్టుకుని మమత అవినీతి గురించి ఏదైనా అందా మంటే ఎలా?' అని వారి ప్రశ్న. ముకుల్ రాగానే అతని వెంట తృణమూల్‌లో పెద్ద తలకాయలు కొన్ని వచ్చేస్తాయని ఆశపడిన బిజెపికి యిటీవల ఆశాభం గమైంది. నోయాపాడా అసెంబ్లీ నియోజకవర్గంలో మధుసూదన్ ఘోష్ అనే కాంగ్రెసు ఎమ్మెల్యే మరణంతో ఖాళీ ఏర్పడి జనవరి 29న ఉపయెన్నిక జరిగింది. ఆ స్థానంలో 2001లో, 2011లో తృణమూల్ తరఫున నెగ్గిన మంజూ బోస్ ముకుల్ అనుయాయురాలు. 2016లో మధుసూదన్ చేతిలో ఓడిపోయింది. తన భర్త మరణానికి కారణం తృణమూల్ కార్యకర్తలే నంటూ ఆరోపించి మమత ఆగ్రహానికి గురైంది. అందువలన ఆమెను బిజెపిలోకి లాక్కుని వద్దామని ముకుల్ ప్లానేసి కైలాస్‌కు పరిచయం చేశాడు. అతను సిఫార్సు చేయడంతో బిజెపి సెంట్రల్ ఎలక్షన్ ప్యానెల్‌కు నేతృత్వం వహిస్తున్న జెపి నడ్డా 'నోయాపాడా నియోజకవర్గం నుంచి మా పార్టీ తరపు అభ్యర్థి మంజూ బోస్' అని ప్రకటిం చాడు. వెంటనే మంజూ దాన్ని ఖండించింది. మలయాళీ ఐన అరవింద్ బెంగాల్‌లో ఆరెస్సెస్ ప్రచారక్‌గా పనిచేయడం చేత బెంగాలీ ధారాళంగా మాట్లాడగలడు. అతను మధ్యప్రదేశ్‌లో శివరాజ్ చౌహాన్‌కు సహాయకుడిగా ఉంటూ వ్యాపమ్ కుంభకోణాన్ని తెలివిగా మేనేజ్ చేశాడు. అందుకే 2016లో అతన్ని ఢిల్లీ పిలిపించి బిజెపి పాలసీ మేకింగ్ సెల్‌లో అవకాశం యిచ్చారు. తాజాగా గుజరాత్ ఎన్నికలలో అతని సేవలు ఉపయోగించుకున్నారు. బెంగాల్‌లో తృణమూల్ కండబలానికి సరైన జవాబు యివ్వగల సమర్థుడు అరవిందే అని అమిత్ అభిప్రాయమట. మేలోపున మోదీ బెంగాల్‌లో పాల్గొనే ఆరు ర్యాలీలు నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. వాటి నిర్వహణ ఎవరికి అప్పగిస్తారో చూడాలి.

మహా పురుషుడు

అమరజీవి పొట్టి శ్రీరాములు



ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు, పొట్టి శ్రీరాములు, ఆంధ్రులకు ప్రాత:. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన వారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు

జీవిత విశేషాలు

పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు, జార్జిటౌన్, అణ్ణాపిళ్ళై వీధిలోని 165వ నంబరు ఇంటిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. వారి పూర్వీకులది ప్రస్తుత శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పడమటిపాలెం గ్రామం. ఇరవైయేళ్ళ వరకు శ్రీరాములు విద్యాభ్యాసం మద్రాసు లోనే జరిగింది. తరువాత బొంబాయిలో శానిటరీ ఇంజనీరింగు చదివారు. తరువాత "గ్రేట్ ఇండియన్ పెనిన్సులర్ రైల్వే"లో చేరి దాదాపు నాలుగేళ్ళు అక్కడ ఉద్యోగం చేసారు. అతని జీతం వెలకు 250 రూపాయలు. 1928లో వారికి కలిగిన బిడ్డ చనిపోయారు. తరువాత కొద్ది రోజులకే అతని భార్య కూడా చనిపోయింది. 25 యేండ్ల వయసు కలిగిన శ్రీరాములు జీవిత సుఖాలపై విరక్తి చెంది ఉద్యోగానికి రాజీనామా చేసారు. ఆస్తిపాస్తులను తల్లికి, అన్నదమ్ములకు పంచిపెట్టి, గాంధీజీ అనుయాయిగా సబర్మతి ఆశ్రమం చేరారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో పాత్ర

పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. తర్వాత మళ్ళీ 1941-42 సంవత్సరాల్లో సత్యాగ్రహా లు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించారు. 1985లో ప్రచురింప బడిన ఆంధ్ర ఉద్యమం కమిటీ అధ్యయ నంలో పొట్టి శ్రీరాములు - మహాత్మా గాంధీల మధ్య అనుబంధం గురించి ఇలా వ్రాయబడింది. - "సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చరిత్రాత్మకమైనది. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థత లు మూర్తీభవించిన స్వరూపమే శ్రీరాములు. అతని గురువు ప్రపంచానికే గురువు, సత్యాన్ని అహింసను ఆరాధించే ప్రేమమూర్తి. దరిద్ర నారాయణుల ఉద్ధతికి అంకితమైన మహానుభావుడు..... శ్రీరాములు తన కర్తవ్య దీక్షలను ఉత్సాహంగా నిర్వహిస్తూ ఆశ్రమంలో అందరి మన్ననలనూ, కులపతి (గాంధీ) ఆదరాన్నీ చూరగొన్నారు."


గుజరాత్ రాష్ట్రంలోని రాజ్‌కోట్‌లోను, ఆంధ్రలో కృష్ణా జిల్లాలోని కొమరవోలులోను గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొమరవోలులో యెర్నేని సుబ్రహ్మణ్యం నెలకొల్పిన గాంధీ ఆశ్రమంలో చేరారు. 1943-44ల్లో నెల్లూరు జిల్లాలో చరఖా వ్యాప్తికి కృషిచేసారు. కులమతాల పట్టింపులు లేకుండా ఎవరి ఇంట్లోనైనా భోజనం చేసేవారు. 1946లో నెల్లూరు మూలపేటలోని వేణుగోపాల స్వామి ఆలయంలో హరిజనుల ప్రవేశం కోసం నిరాహారదీక్ష బూని, సాధించారు. మరోసారి నిరాహారదీక్ష చేసి, మద్రాసు ప్రభుత్వం చేత హరిజనోద్ధరణ శాసనాలను ఆమోదింపజేసారు. దీని ఫలితంగా వారంలో కనీసం ఒకరోజు హరిజనోద్ధరణకు కృషి చెయ్యవలసిందిగా ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తరువులు ఇచ్చింది. గాంధీజీకి శ్రీరాములు అంటే ప్రత్యేకమైన అభిమానంతో పాటు అతని మంకుతనం మీద కాస్త చిరాకు కూడా ఉండేవి. శ్రీరాములు వంటి కార్యదీక్షాపరులు పదిమంది ఉంటే ఒక్క సంవత్సరంలోనే స్వతంత్రం సాధించవచ్చునని గాంధీజీ అనేవారు. 1946 నవంబరు 25న ఈ గాంధీ శిష్యుడు మద్రాసు ప్రావిన్సులోని అన్ని దేవాలయాల లోనూ హరిజనులకు ప్రవేశం కల్పించాలని ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు. కొద్ది రోజుల్లోనే స్వాంతంత్ర్యం రావచ్చునన్న ఆశాభావంతో కాంగ్రెసు నాయకులు, సభ్యులందరి దృష్టీ ఆ స్వాతంత్ర్యోద్యమం పైనే ఉంది. కనుక శ్రీరాములు దీక్షను మానుకోవాలని వారు సూచించినా అతను వినకపోయేసరికి ఇక వారు గాంధీని ఆశ్రయించారు. ఎలాగో గాంధీ శ్రీరాములుకు నచ్చజెప్పి దీక్ష విరమింపజేశారు. అప్పుడు మహాత్మా గాంధీ టంగుటూరి ప్రకాశంకు ఇలా వ్రాశారు - "హమ్మయ్య. శ్రీరాములు దీక్ష నువ్వు చెప్పినట్లు విర మించుకోవడం నాకు సంతోషం. దీక్షను మానుకొన్నాక నాకు అతను టెలిగ్రామ్ పంపారు. అతను ఎంతో దీక్షాపరుడైన ఉద్యమకారుడైనా గాని కాస్త తిక్కమనిషి - 1952లో శ్రీరాములు దీక్ష మాన్పించడానికి గాంధీజీ జీవించి లేరు. ఉన్నాగాని ఆంధ్రోద్యమంపై అతనికున్న దృఢత్వం అచంచలమైనది.

జీవితం చివరిదశలో నెల్లూరులో ఉంటూ, హరిజనోద్ధరణకు కృషిచేసారు. దీనిగురించిన నినాదాలను అట్టలకు రాసి, మెడకు వేలాడేసుకుని ప్రచారం చేసేవారు. కాళ్ళకు చెప్పులు, తలకు గొడుగు లేకుండా మండుటెండల్లో తిరుగుతూ ప్రచారం చేసే ఆయన్ను పిచ్చివాడనేవారు. ఆ పిచ్చివాడే ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగానికి పూనుకుని, అమరజీవి అయ్యారు.

మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారం భించారు. చాలా మామూలుగా ప్రారంభమైన దీక్ష, క్రమంగా ప్రజల్లో అలజడి రేపింది. ఆంధ్ర కాంగ్రెసు కమిటీ మాత్రం దీక్షను సమర్థించలేదు. ప్రజలు మాత్రం శ్రీరాములుకు మద్దతుగా సమ్మెలు, ప్రదర్శ నలు జరిపారు. ప్రభుత్వం మాత్రం రాష్ట్రం ఏర్పాటు దిశగా విస్పష్ట ప్రకటన చెయ్యలేదు. చివరికి 1952 డిసెంబర్ 15 అర్ధరాత్రి పొట్టి శ్రీరాములు, తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యారు. ఆగ్రహావేశులైన ప్రజలు హింసాత్మకచర్యలకు పాల్పడ్డారు. మద్రాసులో జరిగిన ఆయన శవయాత్రలో నినాదాలతో ప్రజలు ఆయన త్యాగనిరతిని కొనియాడారు. తదుపరి జరిగిన పరిణామాలలో మద్రాసు నుండి విశాఖపట్నం వరకు ఆందోళనలు, హింస చెలరేగాయి. పోలీసు కాల్పుల్లో ప్రజలు మరణించారు. చివరికి డిసెంబర్ 19న ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేస్తూ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటన చేసారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే ఒక్క రోజు కూడా ఆంధ్రులు మద్రాసులో రాజధాని పెట్టుకోటానికి వీల్లేదని మరునాడే వెళ్ళిపోవాలని చక్రవర్తుల రాజగోపాలాచారి తెగేసి చెప్పారు. అయితే కాకతీయులు పాలించిన వరంగల్లు రాజధానిగా బాగుంటుందని అంబేద్కర్ సూచించారు. రాజమండ్రి కూడా మంచిదేనన్నారు. విజయవాడ కమ్యూనిస్టుల కంచు కోట కాబట్టి కాంగ్రెస్ వాళ్ళు వొప్పుకోలేదు. నెల్లూరు, చిత్తూరు నాయకులు మాకు మద్రాసు దగ్గరగా వున్న సౌకర్యం వదులుకోవాలా అని అలిగారు. కోస్తా వాళ్ళను మేము నమ్మం, రాజధాని రాయలసీమలోనే పెట్టాలని, లేకపోతే ఆంధ్ర రాష్ట్రమే వద్దని నీలం సంజీవరెడ్డి తదితరులు ఎదురుతిరిగారు. గత్యంతరంలేక కర్నూలు రాజధానిగా 1953 నవంబరు 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచారు. బళ్ళారి, బరంపురం, హోస్పేట, తిరువళ్ళూరు లాంటి తెలుగు ప్రాంతాలు కూడా వదులుకొని ఆంధ్ర రాష్ట్రం ఏర్పరచారు.

మరణం

రోజురోజుకూ ఆరోగ్యం క్షీణిస్తూ ఉన్నా, శ్రీరాములులో మనోధైర్యం మాత్రం మరింత పెరుగుతుండేది. తన ఆరోగ్యానికి ఏమీ ఢోకాలేదని ఆయన ఉత్తరాల్లో పదే పదే చెప్పేవారు. నవంబరు 27వ తేదీ నాటికి శ్రీరాములు ఇంట్లోనే కొద్దికొద్దిగా తిరుగుతూ అవసరాన్ని బట్టి మాట్లాడుతుండేవారు. ఆ తర్వాత అతని ఆరోగ్యం క్రమంగా క్షీణించసాగింది. వార్తా పత్రికల్లో ఆయన ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తమయ్యేది. డాకర్లు వచ్చి రక్త పరీక్షలు కూడా చేశారు. నిద్రపోయే సమయంలో తప్పితే ఆయనకు ఎల్లప్పుడూ నోట్లో లాలాజలం కారుతుండేది. నిమిష నిమిషానికి చొంగ కారుతుండేది. తరచూ వాంతులు అయ్యేవి. ఎక్కిళ్ళు, తుమ్ములు వచ్చేవి. అప్పటికే ఆయన అలసిపోవడం... పైగా వాంతులు, తుమ్ములతో మరింత కష్టంగా ఉండేది. డిసెంబరు 5వ తేదీనాటికి ఎక్కిళ్లు, తుమ్ములు తగ్గినా శీతవిరోచనాలు మొదలయ్యాయి. దాంతో మరింత నీరసించారు. శిబిరంలోని అందరూ గాబరాపడ్డారు. నిరాహారదీక్షకు కూర్చునేముందే ఆయన రోజుకు మూడుసార్లు నీటిలో నిమ్మకాయరసం, కొంచెం తేనె కలిపి తీసుకుంటానని ప్రకటించారు. ఇప్పుడు అవి కూడా వాంతులు అయిపోయేవి. కొన్నికొన్ని సందర్భాల్లో నెత్తురు పడ్డది. ఇక ఆత్మార్పణ వారం రోజులు ఉందనగా శ్రీరాములు పూర్తిగా లేవలేని, మాట్లాడలేని స్థితికి వచ్చారు. డిసెంబరు నెల కావడంతో విపరీతంగా చలి. దాంతో, ఆయన వణుకుతుంటే ఎప్పుడూ చొక్కా వేసుకోని శ్రీరాములుకు చొక్కా తొడిగారు. ఆయన బాగా నీరసించిపోవడంతో గ్లూకోజ్ ఇవ్వాలని డాకర్లు చెప్పారు. అప్పటికే మాట్లాడలని స్థితిలో ఉన్న శ్రీరాములు వద్దని చేయి ఊపుతూ సూచించారు. ఉద్యమం ఉధృతం కావడమ్మ్ల ప్రభుత్వం స్పందించకపోవడమ్మ్ల ఆయన రోజురోజుకూ నీరసం కావడంతో ఓరోజు బులుసు సాంబమూర్తి, నరసింహలతో మాట్లాడారు. క్రమక్రమంగా దేహం బలహీనం అయ్యి, స్పృహ తప్పి పోయినా దీక్ష నిర్విఘ్నంగా కొనసాగాలని కోరుకొన్నారు. స్పృహ లేనప్పుడు ఎవరూ బలవంతంగా ఇంజెక్షను ద్వారా ఆహారం ఎక్కించరాదని ఆయన చెప్పారు. అప్పటికే రాష్ట్రంలో జరుగుతున్న అల్లరును ఆయన వ్యతిరేకించారు.



ఆఖరు రోజు

డిసెంబర్ 15 శ్రీరాములు ఆత్మార్పణ రోజు!! ఉదయం నుంచే ఆయన స్పృహలో లేరు. కళ్లు తెరిచారు. అంతలోనే మూతలు పడపోయేవి. చేతులు కదిపేందుకు కూడా శక్తి లేదు. 54 పౌనుల (24.5 కేజీలు) బరువు తగ్గారు. నాడి కదలిక, శ్వాసతీరుల్లో మార్పు వచ్చింది. 16 గంటలపాటు మూత్రం స్తంభించింది. నోటిమాట కష్టమైంది. అప్పుడప్పుడు అపస్మారకంలోకి వెళ్లేవారు. సందర్శకులను నిలిపివేశారు. సాయంత్రం వచ్చిన ప్రకృతి చికిత్సకులు వేగిరాజు కృష్ణమ రాజు, ఆయన సతీమణులతో మాట్లాడలేక పోయినా... చిరునవ్వుతో స్వాగతం పలికారు. అప్పటి నుంచి క్రమంగా శరీరం చల్లబడిపో యింది. రాత్రి 11.23 గంటలకు పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకొన్నారు.

పొట్టి శ్రీరాములు ప్రశంస

మద్రాసు మైలాపూరు, రాయపేట హైరోడ్డులో శ్రీరాములు అమరజీవియైన 126 నంబరు ఇంటిని ఆయన స్మృతి చిహ్నంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కాపాడుతున్నది. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్రప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించింది. నెల్లూరు జిల్లా పేరును 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారు.

ఉగాది పండగ వచ్చిందీ...



సృష్టికి ఆరంభంగా
యుగాదిగా
పిలువబడుతూ
ప్రభవ నుండి
అక్షయదాకా అరవై పేర్లతో పునరావృతమౌతూ
ఎప్పుడు మొదలైందో? కాల చక్రం తిరుగుతూనే ఉన్నా
ప్రతిఏటా ఉగాది అంటే అందరి కళ్ళల్లో ఆశల దీపాలే!
కాలమెంత చిత్రమైనది?
తనతో పాటు ఆఱు ఋతువులనూ పూలనూ, ఫలాలనూ,
ఎండలనూ, వానలనూ, చలినీ, వేడినీ తెస్తుంది
సుఖాలనూ, దుఃఖాలనూ తెస్తుంది.
మనం ఆస్వాదిస్తూ....ఆఘ్రాణిస్తూ చేసే పయనంలో
కన్నుమూసి తెరిచేలోగా గతమైపోతూ
మాయమైపోతున్నవెన్ని ఉగాదులో?
చరిత్ర పుటలో మరోరోజు!
రూపమేలేని నీవు వచ్చినట్లు మాకెలా తెలుస్తుంది?
ఏ పండగైనా గుమ్మాలకు మామిడితోరణాలు
ఇంటిముందు రంగవల్లులు
పసిపిల్లల కిలకిలలూ! పూలబాలల కేరింతలూ!
పండగ వచ్చేసినట్లే!
కానేకాదు. ఉగాది పండగంటే.......
ఉగాదిపచ్చడి...పంచాంగ శ్రవణం....
ఉగాది పచ్చడి పేరుతో మనం తినే
షడ్రుచులూ మనకు నేర్పే పాఠాలు
అవలోకిద్దామా?
ఏపేరుతో వచ్చినా స్వాగతిద్దామా?
ప్రతిఏటా మనలో రావలసిన మార్పేదో తెలుసుకుందామా? అందుకే
విలంబీ! కాస్త ఆగవమ్మా!నీ మహిమ విన్నాక రావమ్మా!
చైత్ర మాసమే ఉగాది ఆరంభం
ఋతురాజంటూ వసంతాన్ని తనతో తెస్తుంది
చెట్లన్నీ కొత్త చిగురులు తొడిగి హరిత వర్ణంతో
మెరిసిపోతూంటే
పిట్టలకూ, పిల్లలకూ ఆనందమే!
మావిచిగురులు తిన్న కోయిల కూ....కూ...
అని కూస్తున్నా దాని కనులలో బెదురు
మళ్ళీ ఉగాదికి ఈ చెట్టు ఉంటుందో? ఉండదో? అని
ఈ ఏటి నా పంట ఇదిగో!అంటూ
చెట్టునిండా భారంగా వేలాడుతున్న మామిళ్ళు!
అమ్మోరుగా కొలిచే ఆవేప చేదుని ఎవరెంత
తిట్టినా సిగ్గులేదేమో?
నీ ఆరోగ్యానికే నేనున్నానుగా! అంటూ ఇస్తోంది
ఇదుగో! కోసుకోండి వేపపూలు అంటూ
కోటానుకోట్లు
తనలోని నీటిని గగనానికి అమృతంగా ఇచ్చి
వర్షమై కురియమని తాను స్ఫటికంలా మల్లెమొగ్గల్లా
భువిపై పరచుకుని నేనులేందే మీకు రుచులెక్కడ?
అంటూ
లవణమై వెలసిందిల ఇంటింటా!
పొడవుని కొలవడానికి నాతో పోలుస్తారు కానీ
తీపిని మీకు పంచడానికి నన్ను
గానుగలో పెట్టి ఆడారు తెలుసా!
నాతో నువ్వు సాటిరాగలవా? అంటూ ఇక్షురసం!
పరిపక్వత చెందడమే వేటికైనా అందం
అని నిరూపించే కసుగాయలోని వగరుతనం!
పలురకాల కారాలున్నా తినే కారం మాత్రం
నేనే అని మురిపించే మిరప
అన్ని రుచుల కలబోత ఉగాది పచ్చడిలాగే
మన జీవితం కూడా! ఏపేరైతేనేం?
నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ
ప్రకృతిలోకీ, మనుషుల మనస్సులలోకీ రావమ్మా!
కులమతాల విద్వేషాలకు వీడుకోలు!
విశ్వమానవసౌభ్రాతృత్వానికి స్వాగతం!
వసుధైక కుటుంబానికి స్వాగతం!
నవ సంవత్సర ఉషోదయానికి స్వాగతం!

-చివుకుల శ్రీలక్ష్మి
ఫోన్: 9441957325

చరిత్రలో మార్చి 17

కల్పనా చావ్లా భారత దేశంలోని హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ పట్టణంలో 1962 మార్చి 17న జన్మించింది. ఆమె పాఠశాలలో చేరినప్పుడు రికార్డుల ప్రకారం అధికార జన్మదినం జూలై 1 1961. తల్లిదండ్రులకు ఈమె చివరి సంతానం. సునీత, దీప, సంజయ్ ల తర్వాత ఈమె జన్మించారు. ఇంట్లో అందరూ ముద్దుగా "మోంటు" అని పిలుచుకొనే కల్పనా చావ్లా కులీన కుటుంబంలో పుట్టలేదు. తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగారు. పట్టుదల, అందుకు తగిన కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి ఆయన. చిన్నగా టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన తొలుత ఎన్నో కష్టనష్టా లకు గురయ్యారు. అయినా దాన్ని వదలకుండా అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. ఆ క్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రాన్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించింది. రాష్ట్రపతి నుంచీ అభినందనలు అందుకున్నారు. తర్వాత డబ్బుకోసం బనారసీ కుటుంబం ఇబ్బంది పడింది లేదు. ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రేకారణం. "పరిస్థితులు ఎలాగున్నా... కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకుకుపోయాయి. అందుకు నాన్నే కారణం." అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆలోచనలు ఏ విధంగా ప్రభావితమయిందీ కల్పన వివరించారు.



దిన ఫలాలు

శనివారం -17-3-2018

మేషం: ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నైపుణ్యాలకు గుర్తింపు లభిస్తుంది. కొత్త విషయాలను గ్రహిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తాయి. ఆహ్వానాలు అందుకుంటారు.

వృషభం: చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా పూర్తిచేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడ ఉత్తమం. గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు.

మిథునం: నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి. ఇంటాబయటా అనుకూలంగా ఉంటుంది. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుంది.

కర్కాటకం: చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. మిత్రులతో కలిసి విందువినోదాలలో పాల్గొంటారు. ఉల్లాసంగా గడుపుతారు.

సింహం: బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. అనారోగ్య సమస్యలు కొంతవరకు తీరడంతో మానసిక ప్రశాంతత పొందుతారు. ధనలాభం ఉంది.

కన్య: ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు చికాకు కలిగిస్తాయి. కుటుంబసభ్యుల సహాయసహకారాలు అందుతాయి. వ్యాపారాలలో ఆటంకాలు.

తుల: ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

వృశ్చికం: బంధువులతో కలిసి ఉత్సాహంగా గడుపుతారు. విందువినోదాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు చకచకా పూర్తిచేస్తారు. ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన వస్తుంది.

ధనస్సు: ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ఉద్యోగ, వివాహయత్నాలు కొనసాగిస్తారు.

మకరం: బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలు కొనసాగిస్తారు. కుటుంబసభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

కుంభం: ఇంటాబయటా అనుకూలంగా ఉంటుంది. కొత్త మిత్రుల పరిచయంతో నూతన కార్యక్రమాలు చేపడతారు. సోదరుల నుంచి ఆస్తిలాభం పొందుతారు.

మీనం: ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది. శ్రమకు తగిన ఫలితం కష్టమే. ఉద్యోగులకు స్థానచలనం ఉంటుంది.

శ్రీవేంకటేశ్వర వైభవము

కుమారధారాతీర్థ ముక్కోటి ఉత్సవము



అపార కారుణ్య సాగరుడై తిరుమల యందు అర్చావతారమున వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి సన్నిధికి ఎనిమిది మైళ్ల దూరమున గల కుమారధారా తీర్థమున ముక్కోటి ప్రతి సంవత్సరము కుంభమాసమున మఖా నక్షత్రయుక్తపూర్ణిమా పర్వదినమున జరుగును. శ్రీస్వామివారికి ప్రాత:కాలారాధనము మాధ్యాహ్నికారాధనము పూర్తి అయిన పిదప అర్చకులు వగైరా యావత్తు కైంకర్యపరులు యాత్రికులు, భక్తాగ్రేసరులు వెళ్లెదరు. అచ్చట ఇచ్చానుసారముగా స్నానాది కృత్యములను నిర్వహించుకుని పరిపూతగాత్రులై శ్రీ స్వామివారి దర్శనమునకు వచ్చెదరు. దర్శనము చేసినవారు సర్వాభీష్టములను బడయగలరు. ఈ కుమారధారాతీర్థమాహాత్మ్యమును గూర్చి మార్కండేయ పురాణమిట్లు చెప్పుచున్నది. పూర్వమొక బ్రాహ్మణుడు దారిద్ర్యముచే కుటుంబ భారమును మోయలేక భృగు పతనముచే ఆత్మత్యాగము మంచిది అని నిశ్చయించుకుని, భృగుపతనమునకై ఈ వేంకటాచలశిఖరమునకు వచ్చి, పతనమునకుద్యుక్తుడై, ఓ దేవతలారా! పతిష్యే పతిష్యే అని పెద్దగా కేకలు వేచెను. అప్పుడు శ్రీ వేంకటేశ్వరస్వామివారు రాజకుమార వేషముతో ప్రత్యక్షమై, ఓ బ్రాహ్మణుడా! నీకు సాహసము వలదు. భృగువతనము మంచిదికాదు అని వారించెను. అది విని బ్రాహ్మణుడు రాజకుమారుని వద్దకు మెల్లగా వెళ్లెను. రాజకుమారుడు ఆ బ్రాహ్మణుని చేతపట్టుకుని పాపనాశనతీర్థమునకు ఉత్తరముగా నున్న ఈ తీర్థమును చేర్చును. ఓ విప్రా! నీ దీనదశాన్తమునకై ఈ తీర్థములో స్నానము చేయుము అని చెప్పెను. ఆ విప్రుడు ఆ తీర్థమున స్నానము చేయగానే యువకుడుగా మారెను. శ్రీ స్వామివారు అంతర్థానమైరి. ఆకాశవాణి ఆ విప్రునకు ఇట్లుగా చెప్పెను. 'ఓ విప్రుడా? ఆ రాజకుమారుడు శ్రీ వేంకటేశ్వరస్వామివారు, నీకు కుమారత్వమును ఐశ్వర్యమును ఇచ్చినారు. నీవు నీ దేశమునకు వెళ్లి సమస్త్యైశ్వర్యములను పొంది నీకుటుంబముతో ధర్మాచరణము చేసుకొనుచూ సుఖముగా కాలమును వెళ్లించి అనంతరము నిరతిశయ సుఖమును బడయగలవు అని ఇటుల స్నానమాత్రముచేతనే కుమారత్వమును ఐశ్వర్యములు మొదలగు కామితములను సమకూర్చు నీ కుమారధారా తీర్థములో స్నానమాచరించి శ్రీస్వామివారి దర్శనముచేసి తీర్థప్రసాదములను స్వీకరించినవారు ఐహికైశ్వర్యమును ఆముష్మికైశ్వర్యమును సర్వమును బడయగలరు. ఇందువలననే ఈ తీర్థమునకు కుమారధారా తీర్థమునామము కలిగినది.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
శనివారం 17-3-2018

పి.భీమవరంలో పల్లెనిద్ర

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని పి.భీమవరం పంచాయితీలో గురువారం రాత్రి మండల అధికారులు పల్లెనిద్ర చేశారు. గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు గుర్తించారు. సమావేశం నిర్వహించి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొండలరావు,సర్పంచ్ పి.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ అభివృద్ధిలో చట్టాల పాత్ర కీలకం

చైర్ ప్రొఫెసర్ డి.రామకృష్ణ



మాట్లాడుతున్న చైర్ ప్రొఫెసర్ రామకృష్ణ

సబ్బవరం, న్యూస్‌లీడర్: అంతర్జాతీయ అభివృద్ధిలో చట్టాల పాత్ర కీలకమని బెంగుళూరు నేషనల్ లా స్కూలు యూనివర్శిటీ చైర్ ప్రొఫెసర్ డి.రామకృష్ణ అన్నారు. శుక్రవారం సబ్బవరం దామోదర సంజీవయ్య జాతీయ లా యూనివర్శిటీలో మూట్ కోర్టు హాలులో ఆయన నమూనా అసెంబ్లీ ఆఫ్ మెంబర్ ఆఫ్ స్టేట్ అనే రెండు రోజులు జరిగే తరగతులకు జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడ జరిగే సదస్సుకు హాజరైన 15మంది డెలిగేట్స్‌కి స్వాగతం పలికారు. అంతర్జాతీయంగా జరుగుతున్న వ్యాపార అభివృద్ధిలో సాంకేతికపరమైన మార్పులు వలన ఎంతో ప్రగతి సాధించగలిగామన్నారు. అందులో భాగంగా కొన్ని వ్యాపార సంస్థల లావాదేవీలు, పురోగ అభివృద్ధి ఏవిధంగా సాధించాయో ఆయన వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన గ్లోబల్ మార్పులు వలన సాధించిన ఫలితాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ వ్యాపార అభివృద్ధిలో కాపీరైట్స్ ప్రొటెక్షన్ ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇక్కడ విద్యా ర్థులకు ఇక్కడ యూనివర్శిటీలో న్యాయశాస్త్ర విద్యార్థు లకు ఎంతో ప్రయోజనం చేకూర్చే విధంగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు దామోదర సంజీవ య్య జాతీయ లా యూనివర్శిటీ ఉప కులపతి వి.కేశవ రావు కృషిని అభినందించారు. ఈ కార్యక్రమానికి ముం దు స్థానిక ఉపకులపతి మాట్లాడుతూ బెంగుళూరు యూనివర్శిటీకి చెందిన ముఖ్య అతిథి ప్రొఫెసర్ డి.రామకృష్ణరావు న్యాయ శాస్త్రంలో అంచెలంచెలుగా ఎదిగిన స్థాయిని విద్యార్థులకు వివరించారు. రెండు రోజులపాటు జరిగే శిక్షణా కార్యక్రమానికి అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీసుధ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ రిజిస్ట్రార్ దయానంద మూర్తి, అకాడమిక్ ఎఫైర్ రీసెర్చ్ టీమ్ డీన్ ఆచార్య డి.శ్రీదేవి, అకాడమిక్ డీన్ సీపీ నందిని, అసోసియేట్ ప్రొఫెసర్ విశ్వచంద్ర, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలపై కలిసి పోరాడాలి

మోదీ వ్యవహార శైలికి నిరసనగా 18న ఉపవాస దీక్ష

మాజీ మంత్రి కొణతాల



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొణతాల

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నిలుపుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం రింగ్‌రోడ్డులో కొణతాల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఎంతో ప్రాముఖ్యతతో జరుపుకొనే ఉగాది పర్వదినాన ఈ నెల 18న తన క్యాంపు కార్యాలయంలో విభజన చట్టంలో హామీలను నెరవేర్చాలని కోరుతూ ఉపవాస దీక్షను మోదీ వ్యవహార శైలికి నిరసనగా ప్రారంభించడం జరుగుతుందని, ఈ దీక్షను మరుసటి రోజు విజయవాడలో జరుగు ప్రత్యేక హోదా సాధన సమితి సమావేశంలో దీక్షను విరమించడం జరుగు తుందన్నారు. భగవంతుని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం నుంచి చట్టపరంగా తెలుగు ప్రజలకు రావలసిన ప్రయోజనాలన్నీ రావాలని కోరుతున్నామ న్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఈ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారన్నారు. రైల్వేజోన్ విషయంలో ఒడిశా రాష్ట్ర ఎంపీలు స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు రైల్వేజోన్ ఇచ్చేందుకు తమ ఎటువంటి అభ్యంతరంలేదని చెప్పడంతో కేంద్ర ప్రభు త్వం బండారం బయట పడిందని ఆయన అన్నారు. ఇప్పటికీ కేంద్ర రైల్వే మంత్రి పీయూష్ గోయిల్ విశాఖకు రైల్వేజోన్ ప్రకటించడంపై హామీని ఇవ్వకపోవడంలో గల అంతర్యామేమిటని ప్రశ్నించారు. తెలుగు ప్రజలందరూ బీజేపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికలలో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత వారం రోజులు క్రితం తాను బీజేపీ ప్రభుత్వంపై అవిశ్వాసాన్ని ముందుగా ప్రవేశపెట్టాలని కోరడం జరిగిందని, ఇందులో భాగంగా వైఎస్సార్ సీపీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు స్పీకర్ అనుమతి కోరడం అభినందించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర మంత్రులతో రాజీనామాలు చేయించడమే కాకుండా ఎన్‌డీఏ నుంచి వైదొలుగుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం కూడా హర్షణీయమన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్రంలో ఉన్న వైఎస్సార్ సీపీ, సీపీఐ, సీపీఎం, ఆమ్‌ఆద్మీ, జనసేన తదితర పార్టీలన్నీ ఒక గొడుగు కిందకి వచ్చి మోదీ వైఖరికి నిరసనగా గళ్లమెత్తవలసిన ఆసన్నమైందన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి రెండు రోజులు పాదయాత్రను వాయిదా వేసుకొని ఢిల్లీ వెళ్లి అన్ని రాజకీయపక్షాల నాయకులను కలిసి రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని వివరించి ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావలసిన సమయం ఆసన్నమైందన్నారు. దేశంలో బీజేపీ పార్టీకి వ్యతిరేక పవనాలు ప్రారంభమయ్యాయని, ఆంధ్రప్రదేశ్ నుంచి టీడీపీ ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ ప్రవేశపెడుతున్న అవిశ్వాసంతో బీజేపీకి నూకలు చెల్లుతాయన్నారు. రాష్ట్రంలో గల అన్ని పార్టీలు కలిసి ప్రజాస్వామ్య విలువలు తెలుసుకునే విధంగా మోదీకి తెలుగు ప్రజలయొక్క నిరసనను తెలియజేయాలన్నారు. గతంలో జనసేనపార్టీ అధినేత పవన్‌కల్యాణ్ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయపక్ష నాయకులు కలిసి మోదీకి తమ యొక్క నిరసనను తెలియజేయాలని చెప్పడం జరిగిందని, ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైందని, దీనికి పవన్‌కల్యాణ్ నడుం బిగించి మోదీకి తగిన బుద్ధి చెప్పేవిధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆయన కోరారు. గత ఎన్నికల ముందు తిరుపతి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రమాణం చేసి తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదా పాటు విభజన చట్టంలో హామీలన్నింటిని నెరవేర్చుతానని హామీ ఇచ్చిన నరేంద్రమోదీకి ఆ భగవంతుడే తగిన బుద్ధి చెబుతారని మాజీ మంత్రి కొణతాల అన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు చదరం నాగేశ్వరరావు, శానాపతి శ్రీనివాసరావు, ఆర్‌ఈసీఎస్ మాజీ డైరెక్టర్ శానాపతి గంగునాయుడు, ఆదారి గణపతి అచ్చింనాయుడు తదితరులు పాల్గొన్నారు.

లాటరీ బల్లల నిర్వాహణపై పోలీసుల దాడి

నలుగురు వ్యక్తులు అరెస్టు

మునగపాక, న్యూస్‌లీడర్: మండలంలోని నారాయుడుపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న లాటరీ బల్లల(గుళ్లాట)నిర్వహణపై మునగపాక పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో లాటరీ బల్లలు నిర్వహిస్తున్న నలుగురుని అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి 2300 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు స్వామినాయుడు తెలిపారు.

పోలీసుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం



మజ్జిగ పంపిణీచేస్తున్న ఎస్.ఐ.రమణ తదితరులు

కె.కోటపాడు, న్యూస్‌లీడర్: సామాజిక సేవాకార్యక్రమాల్లో పోలీసులు పాలు పంచుకోవడం స్ఫూర్తిదాయకం, అభినందనీయమని శ్రీసత్యసాయి భజనమండళ్ళ జోన్3 కన్వీనరు కశిరెడ్డి అప్పలనాయుడు అన్నారు. మండలకేంద్రం కోటపాడు జిల్లా పరిషత్ పాఠశాల, అలాగే ఎ.కోడూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల ఆడ్డీహైస్కూల్, అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్ టెన్త్‌పరీక్షా కేంద్రాలవద్ద స్థానిక ఎస్.ఐ. ఎమ్మీ్వరమణ తనసొంతనగదుతో విద్యార్థులకు ఉచితంగా మజ్జిగపంపిణీ చేపట్టారు. ఈమజ్జిగ పంపిణీ శిబిరాలను శ్రీసత్యసాయి భజన మండళ్ళ జోన్3 కన్వీనరు కశిరెడ్డి అప్పల నాయుడు, అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎస్‌కె.ఖాసీమ్ ప్రారంభించారు. ఈసందర్భం గా అప్పలనాయుడు మాట్లాడుతూ ఎస్.ఐ. రమణ విధుల్లో చేరినప్పటి నుంచి నెలనెలా పాత వలస అనాధ ఆశ్రమం పిల్లలకు తనకు తోచిన ఆర్థిక సాయం అందచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచార న్నారు. డాక్టర్ ఎస్‌కె. ఖాసీమ్ మాట్లాడుతూ వేసవిదృష్ట్యా విద్యార్థులకు ఎస్.ఐ. రమణ మజ్జిగ పంపిణీ చేయడం ప్రశంసనీ యమన్నారు. ఎస్.ఐ.రమణ మాట్లాడుతూ మాపోలీస్ స్టేషన్ పరిధి రెండుపరీక్షా కేంద్రాల వద్ద ప్రారంభించిన ఉచితంగా మజ్జిగపంపిణీ పరీక్షలు జరగనున్న రోజు లన్నీ కొనసాగిస్తా మన్నారు. ఈకార్యక్రమాల్లో ఎ.ఎస్.ఐ. శేఖర్, కానిస్టేబుల్స్ బొజ్జ, ప్రతాప్, సింహాచలం, సిబ్బంది ప్రసాద్, అప్పారావు, పైడం నాయుడు, సాయి భక్తులు సూరిశెట్టి కనకరాజు, కశిరెడ్డి సాయి, బోళెం దినేష్ తదితర్లు సేవలదించారు.

పేదల ఆరోగ్యానికి టీడీపీ ప్రథమ ప్రాధాన్యత



దోమ తెరలు పంపిణీ చేస్తున్న శ్రీకాంత్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పేద, బలహీన వర్గాలు, మురికివాడల్లో జీవనం సాగిస్తున్నవారు అనారోగ్యాలకు గురికాకుండా ఉండడానికి తెలుగుదేశం ప్రభుత్వం దోమతెరలను పంపిణీ చేయడం అభినందించదగ్గ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తనయుడు పీలా శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పీలా శ్రీకాంత్ చేతులమీదుగా టీడీపీ ప్రభుత్వం సహకారంతో అందజేసిన 1800 దోమతెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, గోవిందరావు, పాపారావు, గోపాలరావు, సిరసపల్లి సన్యాసిరావు, 32 వార్డుల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

వైసీపీ విమర్శలు బూటకం: టీడీపీ



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాల్ ప్రతిసవాల్ చేసుకుంటూ ప్రజలకు అయోమయంలో పడేస్తున్నారు. మీరు అవినీతిలో దిట్ట అంటే మీరే అంతకు మించి అంటూ పత్రికల్లో సవాల్ చేసుకుంటున్నారు. వీఆర్వో సంజీవ్‌కుమార్ అవినీతిలో తెలుగుదేశం నాయకులకు సంబంధాలు ఉన్నాయన్నది వారి ఆరోపణ లేదు. పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్తున్న తీసుకెల్తున్న ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబును వచ్చే ఎన్నికల్లో ఎదిరించే శక్తి లేకే తప్పుడు ఆరోపణలు చేసి ఎమ్మెల్యేపై నిందలు వేస్తున్నారన్నది వీరి ఆరోపణ. ఎన్‌ఏడీలో వైసీపీ, కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలకు 66, 67, 68 వార్డులో టీడీపీ అధ్యక్షులు, నగర కార్యదర్శులు కొత్తపాలెంలో విలేకరుల సమావేశంలో వైకాపాపై ఎదురుదాడి చేశారు. ఎమ్మెల్యే అభివృద్ధిపై వీరు మాట్లాడి రాజకీయ భవిష్యత్ ఉండదనే భయంతోనే ఎమ్మెల్యేను విమర్శిస్తున్నారని వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేటి విజయ్‌కుమార్, నారిపిన్ని సత్తిరాజు, నమ్మి కృష్ణమూర్తి యాదవ్, దాడి వెంకటరమేష్, కేవీ బాలసుబ్రహ్మణ్యం, పావపు సీతారాం పాల్గొన్నారు.

హిజ్రాలు ధృవపత్రాలు పొందాలి: ఎంపీడీఓ జయమాధవి

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రాష్ట్రం నందు ఉన్న ట్రాన్స్‌జెండర్లు(హిజ్రాలు) ప్రభుత్వ పథకాలకు అవసరమైన ధృవపత్రాలు పొందాలని నర్సీపట్నం ఎంపిడిఒ జయమాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పథకమునకు అర్హులగుటకు గాను తగు మెడికల్ సర్టిఫికేట్లు, ఐడి కార్డులు పొందటకు అన్ని ప్రభుత్వ, టీచింగ్ ఆసుపత్రులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. కావున మండలంలో ఉన్న ట్రాన్స్‌జెండర్లు(హిజ్రాలు) ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తగు ధృవపత్రములు పొంది ప్రభుత్వం ఇచ్చు సామాజిక భద్రత పింఛన్‌కు తగు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

తాకాశివీధి నూకాంబిక అమ్మవారి ఊరేగింపు



అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలో తాకాశివీధి శ్రీనూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం ఐదు గంటల నుంచి అమ్మవారి గరగలు, అమ్మవారి పాదాలు, ఉత్సవ విగ్రహం, చినరామస్వామి కోవెలవారి తోడపెద్దు సేవ, కేరళా వాయిద్యాలు, ఏలూరి వారిచే నవ కాళీలు, విజయనగరం వారిచే పులివేషాలు ఘనంగా పట్టణ పురవీధుల ద్వారా ఊరేగింపు సాగింది. శుక్రవారం రాత్రి ఆరు గంటల నుంచి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఎంఎస్ రావు డ్రీమ్ షాప్, శ్రీనివాస జ్యూయలర్స్‌వారి ప్రోత్సాహంతో పరీధ్ ఎంటర్‌టైనర్స్ అనకాపల్లి వారిచే సైరా నాన్ స్టాప్ డ్యాన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మెయిన్‌రోడ్డు హ్యాపీ షాప్ వద్ద తాకాశీవీధి యూత్ ఆధ్వర్యంలో డూప్స్ బాబోయ్ డూప్స్ కార్యక్రమాన్ని, శ్రీవేంకటేశ్వర మూవీ మార్ట్ వద్ద స్థానిక వ్యాపారుల సహకారంతో అదుకుందాం రా, డేర్ టు డ్యాన్స్‌షో, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద స్థానిక కళాకారుల సంఘం ప్రోత్సాహంతో ధాంటీని డ్యాన్స్‌షో, చిననాలుగురోడ్ల పెరుగుబజారు జంక్షన్ వద్ద ప్రముఖ కోరియోగ్రాఫర్ చందూ ఎంటర్‌టైనర్స్‌చే రంగస్థల, 2018 డ్యాన్స్, మళ్లవీధి నూకాలమ్మ గుడి వద్ద నర్సన్నపేట పుష్పలత అండ్ టీమ్‌వారిచే సీతారామ కళ్యాణం బుర్రకథ, చిన్నవీధి జార్జి స్కూలు వద్ద పశ్చిమ గోదావరి జిల్లా వేల్పురి నాగజ్యోతి ఆర్ట్స్ వారిచే సినీ డూప్స్ భారీ హంగామా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ ఛైర్మన్ తాకాశి కన్నబాబు (చిన్ని), ధర్మకర్తలు తాకాశి కిశోర్, అడటా రమణబాబు, గొంప నాని, బండి లక్ష్మి, తాకాశి సత్యందొర, తాకాశి సూర్యారావు, తాకాశి కొండలరావు, బేతి ఈశ్వరరావు, దోసపత్రి సన్యాసిరావు, బాబులు తెలిపారు.

17కేఎం త్రీలైన్ ఏర్పాటు

చీడికాడ, న్యూస్‌లీడర్: మండలంలో 17కిలోమీటర్ల విద్యుత్ త్రీలైన్ ఏర్పాటు చేశామని విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 23 పంచాయతీల్లో టెట్రోఫిటింగ్ ఆఫ్ ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక లైన్ ఏర్పాటు చేశామన్నారు. ఒక్క కోనాం పంచాయతీలో గిరిజన గ్రామాలు అధికంగా ఉండడంతో ఆ పంచాయతీలోనే నాలుగు కిలోమీటర్ల లైన్ ఏర్పాటు చేశామన్నారు. కొన్ని గ్రామాలలో మైన్ స్విచ్‌బోర్డు లేక వీధిలైట్లు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయని, దీనివలన విద్యుత్‌శాఖకు నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రతీ పంచాయతీలో వీధి లైట్లకు ప్రత్యేక స్విచ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

చురుగ్గా సీసీ రోడ్ల నిర్మాణం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మోదమాంబ కాలనీలో, అర్బన్ కాలనీలో పంచాయతీ సర్పంచ్ దంగేటి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. మోదమాంబ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయని సర్పంచ్ తెలిపారు. ఇంకా మిగిలిన రోడ్లను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం అర్బన్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయన్నారు. ఇంకా కొన్ని ప్రాంతాలలో మిగిలిన రోడ్లను పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలంటూ అధికారులను కోరామన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతున్న దృశ్యం

కైలాసభూమి అభివృద్ధికి కృషి



ఈశ్వరుని విగ్రహాన్ని నిర్మిస్తున్న దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్: ఈనాటి యువత ఏదైన మంచిపని చేయాలనుకుంటే వెంటనే చేసి చూపిస్తున్నారు. కేజేపురం గ్రామానికి చెందిన పరిమి ధనుంజయ్, ఆదారి మహాలక్ష్మినాయుడు, కొళ్ల జగన్, అతని స్నేహితులు, మరికొంత గ్రామానికి చెందిన యువకులతో కలిసి శ్మశానాన్ని అభివృద్ధి చేయాలన్న ఆశయంతో గ్రామంలో ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించి శ్మశాన అభివృద్ధికి ఏర్పాట్లు చేస్తున్నారు. శ్మశానం ముందు భాగంలో ఈశ్వరుడు, హరిశ్చంద్రుడు విగ్రహాలను ముకుందపురం గ్రామానికి చెందిన శిల్పి సీయాద్రి శివతో నిర్మిస్తున్నారు. శ్మశానం పేరుమార్చి కైలాస భూ మిగా నామకరణం చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఈ ప్రాం తాన్ని పాడు చేయవద్దని, పరిశుభ్రంగా ఉంచండంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ఎవరైనా చనిపోయిన వ్యక్తితో వచ్చిన వారికి స్నానాలు చేయ దానికి పది కొళాయిలు, కూర్చోడానికి సిమెంట్ దిమ్మ లు పార్కు మాదిరిగా ఏర్పాటు చేస్తున్నారు. ఇరువైపుల అందమైన మొక్కలు నాటిస్తున్నారు. లోపలికి అడుగు పెట్టగానే అహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ విషయంపై కేజేపురం సర్పంచ్ పెంటకోట అప్పారావు మాట్లాడుతూ కైలాసభూమి అభివృద్ధికి యువకులు చేస్తున్న కృషి ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి యువకులు వలన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.

యువకులను ప్రోత్సహించాలి



శ్మశానం అభివృద్ధికి యువకులు చాలా కష్టపడుతున్నారు. ఇలాంటివారికి ప్రోత్సాహం అందిస్తే మరికొన్ని మంచి పనులు గ్రామంలో జరిగే అవకాశం ఉంటుంది. ఇలాంటి యువకుల ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి.

– టెంట్ హౌస్ రాము, కేజేపురం.

17న శ్రీనూకాంబిక పండగ

కె.కోటపాడు, న్యూస్‌లీడర్: మండలపరిధి గొండుపాలెం గ్రామంలో శనివారం శ్రీనూకాంబికా అమ్మవారి కొత్తఅమావాస్య పండగ అతివైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు చేశారు. ఉదయం 5గంటల నుండి అమ్మవారి ధూప, దీప నైవేద్యాలతో విశేష పూజలు నిర్వహిస్తారు. పండగ సందర్భంగా ఉదయం10 గంటలకు కబడ్డీపోటీలు, మధ్యాహ్నం 2గంటలకు గుర్రాలస్వారీ పోటీలు, 3గంటలకు ఎద్దులబండ్ల పరుగుల పోటీలు, సాయంత్రం4 గంటలకు నేలడాన్సులు, కోలాటాలు, తప్పెడ గుళ్ళ, 6గంటలకు డాన్స్‌బేబీ డాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12గంటల నుండి అమ్మవారి గుడివద్ద అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

జగన్ సంకల్ప యాత్రలో మునగపాక వైసీపీ నాయకులు



జగన్ యాత్రలో పాల్గొన్న ఎంపీపీ గౌరిలక్ష్మి, వైసీపీ నాయకులు

మునగపాక, న్యూస్‌లీడర్: వైసీపీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పేరుతో పాదయాత్ర చేస్తున్న సంగతి తెలిసింది. అయితే మునగపాక ఎంపీపీ దాసరి గౌరిలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ మళ్ల నాగసన్యాసిరావు తదితరులు బాపట్ల నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న పాదయాత్రలో జగన్‌ను కలుసుకున్నారు. జగన్ చేస్తున్న పాదయాత్రకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. అలాగే వీరిని జిల్లా వైసీపీ నాయకులు గుడివాడ అమర్‌నాథ్, బొడ్డేడ ప్రసాద్‌లు జగన్‌కు పరిచయం చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంజు

మునగపాక, న్యూస్‌లీడర్: గంటవానిపాలెంలో తాగునీటి సమస్య పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎంపీపీ ఆదారి మంజు అన్నారు. మండలంలోని గంటవానిపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం తెలుగుదేశం దళిత తేజం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అయితే ఇక్కడ తాగునీటి సమస్య ఉందని వివరించడంతో ఈ సమస్యను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు దృష్టికి తీసుకొనివెళ్లి వెంటనే పరిష్కరిస్తామని మంజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దాడి మునిలినాయుడు, మహిళ అధ్యక్షురాలు ఆదారి జానకి, టీడీపీ నాయకులు బి.గణేష్, భాస్కరరావు, పడాలు, అరిగా శ్రీను, దళితులు పాల్గొన్నారు.


ముగిసిన జాతీయ భద్రతా దినోత్సవ వేడుకలు



బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: మండలంలోని ములకలాపల్లి గ్రామంలో గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ కర్మాగారం)లో 47వ జాతీయ భద్రతా దినోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కేబీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో భద్రతతో పనిచేయడం గురించి, ఆరోగ్యం కాపాడుకుంటూ పనిలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి అందరికీ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ పి.చిన్నారావు మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో భద్రత, ఆరోగ్యం సంబంధించి విషయాలలో ధృడపరుచుదామని, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ విడుదల చేసిన థీమ్ గురించి వివరించారు. ఫ్యాక్టరీ ఏవీపీ (వర్క్) పీహెచ్ చౌదరి మాట్లాడుతూ భద్రత విషయంలో ఫ్యాక్టరీలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ ఎవరికి ఎటువంటి ప్రమాదాలు కలగకుండా తగు చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నామని, కార్మికులకు ట్రైనింగ్స్ ఇవ్వడం ద్వారా భద్రత విషయంలో మంచి ప్రవర్తన అలవర్చుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ పరిసర గ్రామాలైన ఏటికొప్పాక, కె.పురుషోత్తపురం, పి.ఐయ్యవరం గ్రామాలలో గల హైస్కూలు విద్యార్థిని, విద్యార్థులకు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనము పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీజీఎం (ప్రొసెస్) రమేష్ పండిట్, ఏజీఎం (పీఅండ్‌ఏ) ఎల్.శ్రీనివాసరావు, ఇతర ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

17న కేవీకే ప్రారంభోత్సవం




అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రాజు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: ఈ నెల 17న కొండెంపూడిలో నిర్వహించనున్న కృషివిజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం, భవన నిర్మాణాలకు శంఖుస్థాపన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన కొండెంపూడి విచ్చేసి కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి, సిహెచ్ అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనువాసరావు, ఎంపీ అవంతీ శ్రీనువాసరావులు హాజరు కానున్నారని తెలిపారు. వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కేవీకేను ఢిల్లీ నుండి ప్రదాని మోదీ ప్రారంభిస్తారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, తేదేపా నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు,రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఆయన వెంట డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఎంవీవీ సత్యనారాయణ, స్థానిక ఎంపీటీసీ అదట్లావు సత్యనారాయణ, వ్యవసాయశాఖ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

భారీ ఏర్పాట్లు... కేవీకే ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు హాజరవుతుండడంతో కొండెంపూడిలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కేవీకే ప్రాంగణం వద్ద బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మంత్రులకు ఘన స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. దారిపొడవునా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

వడ్డాదిలో పూరిల్లు దగ్ధం: రోడ్డున పడ్డ వృద్ధురాలు



మాజీ ఎంపీపీ పరిశీలన

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది సంతబయలు వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఆది రమణమ్మకు చెందిన టీ దుఖాణం, ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. రాత్రి వేళ కావడంతో సహాయక చర్యలు చేపట్టడానికి ఎవరూ అందు బాటులో లేరు. దీంతో ఇంట్లో ఉన్న తిండి గింజలు, దుస్తులు, కలప, ఇతరత్రా వస్తువులు, కోళ్లు కాలిబూడిదయ్యాయి. శుక్రవారం ఉదయానికి మొండి గోడలే మిగిలాయి. ఇంట్లో ఉన్న అన్ని వస్తువులు బూడిదకావడంతో వృద్ధురాలు నిరాశ్రయురాలైంది. గురువారం రాత్రి రమణమ్మ, తన కుమార్తెతో కలిసి పెద్ద కుమార్తె ఇంటికి వెళ్లి అక్కడే పడుకుంది. దీంతో ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో మొత్తం కాలిబూడిదయ్యాయి.జీవనాదారమైన టీ దుఖాణంతో పాటు, నివాసం కూడా కోల్పోవడంతో వృద్ధురాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తుంది.దయనీయ స్థితిలో ఉన్న బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, ఉపసర్పంచ్ సయ్యపురెడ్డి శ్రీనువాసరావు, రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానని మాజీ ఎంపీపీ తాతయ్యబాబు ప్రకటించారు. కాగా ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. ప్రమాదవశాత్తూ జరిగిందా లేదా ఎవరైనా కావాలనే నిప్పంటించారా అనేది తెలియలేదు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్

శంబంగికి పార్టీ పెద్దలు, అభిమానులు అభినందనలు

బొబ్బిలి : ఆలిండియా కాంగ్రెస్ కమిటీలో జిల్లా నునంచి బొబ్బిలి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మాజీ ప్రభుత్వ విప్ శంబంగి చిన అప్పలనాయుడుకు చోటు దక్కడం పట్టణ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆయన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు శంబంగికి సముచితమైన పదవినే ఇచ్చి గౌరవించడం హర్షనీయమని ప లువురు కొనియాడారు. తనకు పదవి రావడానికి ఆశీస్సులు అందించిన రాహుల్ నాయకత్వంలో ఉన్నతమైన పదవి లభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి సూర్యనారాయణ, పాలవలస సూర్యనారాయణ, కన్నూరు శ్రీనివాసరావు, చల్లా సన్యాసినాయుడు, యడ్ల రమణమూర్తి, బంటుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
శనివారం 17-3-2018

ప్రత్యేక హోదా కోసం సినీ నటులు పోరాటం చేయాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా రాష్ట్ర రాజధానిని నిర్మించి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరతంరం శ్రమిస్తున్న నిత్యకృషీవలుడు నారా చంద్రబాబు నాయుడు అని విశాఖ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి సనపల పాండురంగారావు అన్నారు. బిర్లాజంక్షన్ ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించి మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి కోసం పోరాటం చేస్తున్న మహోన్నతమైన వ్యక్తి నారా చంద్రబాబుకు మద్దతుగా తెలుగు సినీ నటులు, కళాకారులు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రం విడిపోయిన తరువాత రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్ కేటాయిస్తామని, విభజన హామీలను నెరవేరుస్తామని వాగ్దానాలను నమ్మి రాష్ట్ర ప్రయోజనాల కోసం నారా చంద్రబాబు నాయుడు బీజేపీకి మద్దతునివ్వడం జరిగిందని, ఆనాటి నుండి నేటి వరకు రాష్ట్రానికిచ్చినటువంటి ఎటువంటి హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేశారని అన్నారు. తమిళనాడులో జల్లికట్టుపై పోరాటం చేసి ఏ విధంగా సాధించారో అదే విధంగా విభజన హామీల అమలు, ప్రత్యేక హోదా విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై సినీ నటుడు గొంతు విప్పి రాష్ట్రం కోసం పోరాటం చేయాలని సినీ నటులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పేడాడ సత్యనారాయణ, బీసీ నాయకులు సనపల రామన్న, కె. అజయ్ కుమార్, ఎం. నాగన్న, ఎల్. సత్యనారాయణ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

విశ్వకర్మ అవార్డు గ్రహీతకు ఘన సత్కారం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు ఎ. కాశీవిశ్వేశ్వరావుకు విశ్వకర్మ అవార్డు రావడం ఎంతో హర్షణీయమని అసోసియేషన్ సభ్యులు కొనియాడారు. ప్లానింగ్ కమిషన్ ఆఫ్ ఇండియా ద్వారా నెలకొల్పబడిన కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వారు కాశీవిశ్వేశ్వరావుకు విశ్వకర్మ అవార్డు ఈ నెల 7న ఢిల్లీలో అందించారు. ఈ నేపథ్యంలో బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కాశీవిశ్వేశ్వరావును ఓ హోటల్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో విజయ్‌నిర్మాణ్ సంస్థ అధినేత ఎస్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ విశ్వకర్మ అవార్డు ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, కనస్ట్రక్షన్ రంగంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సామాజిక బాధ్యతతో పనులు చేసే వారికి ఈ గొప్ప అవార్డు అందిస్తారన్నారు. కాశీశిశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. అనంతరం అతిథులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎస్ కమాండ్ వర్క్స్ ఇంజనీర్ ఆర్.కె.గౌతమ్, బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ జివి రవిరాజు, ఇతర ప్రతినిధులు నౌషాద్, ఆర్ వెంకటేశ్వరరావు, ఎం. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నవ్య ఉగాదికి స్వాగతం పలుకుదాం

ఏఎన్‌యూ మాజీ వీసీ ఆచార్య వి. బాలమోహనదాస్



ప్రసంగిస్తున్న వి. బాలమోహనదాస్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నవ్య ఉగాదికి స్వాగతం పలకాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య వి. బాలమోహనదాస్ అన్నారు. ఏయూ తెలుగు శాఖలో విశాఖ సాహితీ, తెలుగు విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఉగాది కవిసమ్మేళనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాలుష్యం, పట్టణీకరణం ప్రకృతి రమణీయతను, కోయిల రాగాలను కనుమరుగు చేస్తోందన్నారు. నవ్య రమ్య ఉగాది కోసం ఎదురుచూద్దామన్నారు. విళంబికి వేదు కోలు అంటూ స్వయంగా కవితను వినిపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వే జోన్ రావాలని ఆకాం క్షించారు. తెలుగు విభాగం విశ్రాంత ఆచార్యులు, విశాఖ సాహితీ అధ్యక్షులు ఆచార్య కోలవెన్ను మలయవాసిని మాట్లాడుతూ ప్రకృతి మార్పులే పండుగలకు చిహ్నమన్నారు. యుగానికి ఆది ఉగాది అన్నారు. కృష్ణదేవ రాయుల కాలంలో వసంతోత్సవం జరిపేవారన్నారు. కవిని ఆయుధం శబ్దం, అక్షరమేనన్నారు. నాదశిల్పి నన్నయ రచించిన చదివి వినిపించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జయదేవ్ మాట్లాడుతూ కవులు స్వతంత్రులన్నారు. అన్ని కవితా ప్రక్రియల్లో కవితను చెప్పవచ్చునన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు, పరిశోధకులు, నగరంలోని ఔత్సాహిక కవులు పాల్గొని తమ కవితలను వినిపించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



టెక్కలి న్యూస్ లీడర్: టెక్కలి మండలంస్థానిక టెక్కలి గోపినాథపురం మెట్ట వీధిలో ఎస్ ఆర్ ఏ జి ఇ ఎస్ నిధులు 2లక్షల రూపాయలతోలతో ప్రెసిడెంట్ బేహారా కృష్ణవేణి కాలీ రోడ్డు శంకుస్థాపన పంచాయతీ కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు మట్ట పురుషోత్తం, మండల ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ పేర మురళీధర్,వార్డు మెంబెర్ బైరాగి,తెలుగుదేశం నాయకులు, సత్తారు మురళి,అప్పలనాయుడు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశాల్లో భద్రతకు పెద్దపీట

పాతపోస్టాఫీస్, న్యూస్‌లీడర్: పని ప్రదేశాల్లో రక్షణ సదుపాయాలు తప్పని సరిగా పాటించాలని పోర్ట్ డిప్యూటీ చైర్మన్ పి.ఎల్.హరనాథ్ అన్నారు. అంతర్జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా విశాఖ పోర్ట్ ట్రస్ట్‌లో ప్రారంభించిన భద్రతా వారోత్సవలు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విశాఖ పోర్ట్ ట్రస్ట్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో భద్రతను అమలు చేస్తున్నామని తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన ఎల్‌పీజీ, రసాయనాలు, విషపూరిత సరకుల రవాణా విషయంలో అత్యున్నత భద్రతను పాటిస్తున్నామని చెప్పారు. దీంతో 2016లో గ్రీన్ టెక్ సేఫ్టీ అవార్డు, 2017లో గోల్డ్ అవార్డులు దక్కాయని పేర్కొన్నారు స్వీయ పరిపూర్ణత, నియంత్రణ చర్యలు, సంసిద్ధత, క్రమశిక్షణ అనేవి ఏ సంస్థకైనా నాలుగు స్తంభాల్లా పనిచేస్తాయన్నారు. భద్రతా ప్రమాణాల అమలును పర్యవేక్షించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు, భద్రతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

కోటబొమ్మాళి, (న్యూస్‌లీడర్): ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష సమాయానికి విద్యార్థులు కోటబొమ్మాళి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లాపరిషత్ బాలుర పాఠశాల, బాలికోన్నత పాఠశాలకు అరగంట ముందే చేరుకున్నారు. తోలిరోజు ప్రారంభమైన తెలుగుపరీక్షకు బాలుర పాఠశాలకు 360 మందికి 4గురు హాజరు కాలేదని పాఠశాలకు చెందిన డిపార్ట్మెంట్ అధికారి భగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు పైడి పోలినాయుడు అన్నారు. అలాగే బాలికోన్నత పాఠశాలలో 277 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయారని ఈ స్కూల్ డిపార్టుమెంట్ అధికారి డి. సోమేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు తమ్మినేని అమరవాణి తెలిపారు. కాగా నిమ్మాడ, తిలారు పరీక్ష కేంద్రాల్లో 300విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన నీరు, వైద్యం తదితర మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. విద్యార్థులందరు పరీక్ష సమయానికి అర గంట ముందే చేరుకున్నారని చీఫ్ సూపరెండెట్లు తెలిపారు.

అసాధారణ ప్రతిభా సంపన్నుడు ఐన్‌స్టీన్

రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వరరావు



ఐన్‌స్టీన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఏయూ, న్యూస్‌లీడర్: అసాధారణ ప్రతిభా సంపన్నుడు ఐన్‌స్టీన్ అని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. బుధవారం రాత్రి ఏయూ అనువర్తిత గణిత శాస్త్ర విభాగంలో ఐన్‌స్టీన్ జయంతిని నిర్వహించారు. ఐన్‌స్టీన్ చిత్రపటానికి రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా ఐన్‌స్టీన్ తన పరిశోధనలో ఖ్యాతిగాంచారన్నారు. యువత ఇటువంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలతో సాగాలన్నారు. అనంతరం విభాగ విశ్రాంత ఆచార్యులు డి.ఆర్.కె రెడ్డి పరిశోధనల సంకలనంను రిజిస్ట్రార్ ఉమామహేశ్వర రావు ఆవిష్కరించారు. ఆచార్య డి.ఆర్.కె రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో ప్రవేశాల సంచాలకులు ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్, విభాగాధిపతి ఆచార్య ఎం.విజయశాంతి విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగపూర్‌లో ఏఐఎన్‌ఇఎఫ్ కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశాలు

మచిలీపట్నం : ఈనెల 17,18 తేదీలలో నాగపూర్ లోని ఎం.ఎల్ ఏ హాస్టల్స్ లో అఖిలభారత వార్తాపత్రిక ఉద్యోగుల సమాఖ్య (ఏ ఐ ఎన్ ఇ ఎఫ్) కేంద్ర వర్కింగ్ కమిటీ (సి డబ్ల్యు సి) సమావేశం జరుగుతుంది.జాతీయ అధ్యక్షుడు శివకుమార్ సింగ్ ఠాకూర్ అధ్యక్షతన జరిగే ఈ రెండు రోజుల సమావేశాలలో జాతీయ స్థాయిలో జర్నలిస్టులు,నాన్ జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం తీసుకోవాలిసిన కార్యాచరణ ప్రణాళిక,ఇతర చర్యలు చర్చించటం జరుగుతుందని జాతీయ సీనియర్ ఉపాధ్యక్షుడు చలాది పూర్ణచంద్ర రావు నేడు ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశాల్లో జాతీయ పెన్షన్ పథకం,వేతన సిఫార్సులను అమలు చెయ్యటములో జరుగుతున్న జాప్యం తదితర అంశాలపై చర్చించటం జరుగుతుందన్నారు.

అలాగే ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల పట్ల జరుగుతున్న వివక్షత, ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌లో జర్నలిస్ట్ సంక్షేమానికి కనీసం ఒక రూపాయి కూడా కేటాయించక పోవటం, పెన్షన్ పథకం,ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు వాగ్దానం చేసిన 3 బెడ్ రూమ్‌ల ఇళ్ళు తదితర అంశాలతో పాటు ఆరోగ్య భీమా పదకము సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకుని ప్రస్తుతము ఉన్న రూ.2 లక్షాల నుండి 5 లక్షలకు పెంచాలని,అలాగే చిన్నపత్రికలకు నెలకు కనీసం రూ.10 వేలు కి తగ్గకుండా ప్రకటనలిచ్చి ఆదుకోవాలని, ప్రభుత్వం విధించిన ఐ అండ్ పీఆర్, డివిపి పి నిబంధనలు రద్దు చేయాలని తదితర డిమాండ్లను ఈ సి డబ్ల్యు సి సమావేశాల్లో ప్రతిపాదించనున్నట్లు పూర్ణచంద్ర రావు తెలిపారు. ఏ సమావేశానికి తనతో పాటు ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్. సాంబ శివ నాయుడు, కూడా పరిశీలకుడుగా హాజరవుతున్నట్లు పూర్ణచంద్ర రావు తెలిపారు.

పరీక్ష కేంద్రాల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కోటబొమ్మాళి (న్యూస్‌లీడర్): సిపీఎస్ రద్దు, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు, పీఆర్‌సీ బకాయిలు, 11వ పీఆర్‌సి నియామకం మొదలైన సమస్యలు పరిష్కరించాలని ఫ్యాప్టో పిలుపు మేరకు 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉన్న ఉపాధ్యాయుల పరిష్కరించాలని వారు నినాదాలు చేశారు. ఈ నిరసనలో ఏపీటీఎఫ్ జిల్లా అకాడమి సెల్ కమిటీ సభ్యుడు లఖినేని కరుణాకర్,మూల తేజేశ్వరరావు, జి.వి.రమణమూర్తి, ఎర్నాగుల వాసుదేవరావుతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: పదో తరగతి చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విశాఖ మైనార్టీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు వి.ఎస్ సుబ్రహ్మణ్యం శాస్త్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ ద్వారా జిల్లాలోని ముస్లిమ్, ఇతర మైనార్టీ వర్గాలకు ఎందిన కనీసం 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ/డిప్లొమా ఆపైన చదువుకుని ఖాళీగా ఉన్న, తెల్లరేషన్ కార్డు కలిగి, మైనార్టీ వర్గాలకు చెందినవారై, వయసు 18–33 సంవత్సరాల లోపు ఉన్న వారుఇకి ఈ శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ అకౌంటింగ్ విత్ టాలీ మొ.గు. కంప్యూటర్‌కు సంబంధించి, వైద్య రంగంలో ఎక్స్-రే టెక్నీషియన్, ప్లేబోటోమి టెక్నీషియన్ & డయాలసిస్ టెక్నీషియన్, మహిళల కోసం బ్యూటీ థెరపీ మొదలగు ఉపాధితో కూడిన వివిధ ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మూడు నెలలు ఈ శిక్షణా కాలం ఉంటుందని, శిక్షణలో 500 రూపాయల భృతి కల్పించబడుతుందని, శిక్షణ పూర్తి అయిన తర్వాత ఉపాధి కల్పించబడుతుందని ఆయన తెలిపారు. ఆశక్తి గల అభ్యర్థులు తమతమ బయోడేటాను దరఖాస్తు రూపంలో తయారు చేసి, తమ విద్యార్హత, వయస్సు దృవీకరణ పత్రాలు, తెలుపు రేషన్‌కార్డు నకలు జతచేసి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆర్‌డీఓ ఆఫీసు పక్కన, కలెక్టర్ ఆఫీసు, మహారాణిపేటలో ఈ నెల 20 లోపు వ్యక్తిగంగా గాని, పోస్టల్ ద్వారా గాని పంపవలెనని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 0891-2502271 లేదా ఈడీ సెల్ నెం. 9849901159నకు సంప్రదించాలన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: పీఓ

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్: వెలుగు సిసిలు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ పీఓ. యల్.శివశంకర్ హెచ్చరించారు. యస్.యన్.శంకరన్ సమావేశ మందిరంలో టిపియూమండలాలకు చెందిన వెలుగు సిసి లతో సమీక్ష సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్షిప్ ఆన్లైన్ చేయ దంలో నిర్లక్ష్యం చేశారని ,వెంటనే ఆన్లైన్ పూర్తి చేయాలని కోరారు. ఎక్కువగా వెలుగుసిసిలపై కంప్లైంటలువస్తున్నాయని వాటిని రాకుండా చూ సుకోవాలని కోరారు. వెలుగుద్వారా అమలుచేస్తున్న అన్ని కార్యక్రమాలు తప్పనిసరిగాలబ్ధిదారులకు అందేటట్లుచేయాలనిపీఓ కోరారు.తమపనితీరు సిసి మెరుగుపర్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈసందర్భంగా మండలాలవారిగా సిసిలుకు పీఓ సమీక్ష నిర్వహించారు. చివరి స్థానంలో నిలిచేమండలానికి చెందిన సిసి మెరుగుపర్చు కోవాలని సూచించారు. మహిళా సంఘాలు ను మరింత బలోపేతం చేయాలని కోరారు. అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంచేసేటప్పుడు సంబంధించిన వ్యవసాయ అధికారులు కల్పనిచేయాలనికోరారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలు పై 7585మంది సభ్యులు శిక్షణ ఇచ్చి వివరించామనితెలిపారు.ఈకార్యక్రమంలో ఎపిడి వైజి,పీఏ ఓ భవానీ శంకర్,పిహెచ్ ఓ ,7మండలాలఎపియం లు పాల్గొన్నారు.

సొసైటి ఫిర్యాదుపై దర్యాప్తు వేగవంతం చేయాలి.

డైరెక్టర్ బృందం



డిపిఒను కలసిన బిల్డింగ్ సొసైటి బృందం

నరసన్నపేట, న్యూస్ లీడర్–: నరసన్నపేట, ఇందిరాసగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటి పై గతంలో ఇచ్చిన ఫిర్యా దును వేగవంతం చేయా లని బిల్డింగ్ సొసైటి ఉపాధ్యక్షులు చింతు రామారవు డైరెక్టర్స్ ఎస్ క్రిష్ణ, పి.నీలం, బిఎస్ఎస్ శర్మలు డిపిఒలో బి.శ్రీహరిని కలసారు. డిపిఓ శ్రీహరి దర్యాప్తు జరుపుతున్నామని ఈ విషయంపై ఇప్పటికే అదికారలకు సూచించామని రెండు,మూడు రోజులలో జరిపి నివేదిక సమర్పిస్తామని డిపిఒ తెలిపానట్లుగా చింతు.రామారావు తెలిపారు.అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం డిప్యూటి రిజిస్ట్రార్‌రు కూడ కలవటం జరిగిందని డైరెక్టర్స్ రామారావు, క్రిష్ణ, నీలం, శర్మలు తెలిపారు.ఆ నోటీసులపై సమావేశం నిర్వహించి నిర్వహించి చర్యలు తీసుకుంటామని ఇఆర్ తెలిపారని చింతు.రామారావు చెప్పారు.

జాప్ నూతన కమిటీ సభ్యులు ఎంపిక

విజయనగరం : జిల్లా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జాప్ నూతన కమిటీ సభ్యుల పేర్లను జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.ఆదినారాయణ గురువారం ప్రకటించారు. జాప్ జిల్లా అధ్యక్షుడు గొర్లె సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి.సుబ్బారావు, ప్రచార కార్యదర్శిగా సి.హెచ్.జయరాజు, కోశాధికారి జామి కృష్ణ ఎన్నికైనట్లు ఆదినారాయణ తెలిపారు. అలాగే ఎన్. యు.జె నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా బి.హెచ్.శ్రీనివాస రావు, జగ్గిన్న ఆదినారాయణ, సి.హెచ్.జయరాజు, ఎం.కృష్ణం రాజు, ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్.యు.జె జాతీయ సమావేశాలు ఇటీవల జార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలో జరుగగా, అక్కడ ఎన్.యు.జె.సభ్యులను ప్రకటించారు. జాప్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులుగా ఎం.మరియదాసు, కె.గౌరి శంకర్ పేర్లను రాష్ట్ర నాయకత్వానికి సూచించనట్లు పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పి.సురేష్ రాజు, ఎం.ఆర్. చంద్ర శేఖర్, దాలినాయుడు, ఎం.కృషంరాజు, జిల్లా కార్యదర్శిలుగా కె.కిరణ్ కుమార్, రామ్మోహన్, నక్కినా ఆంజనేయులు, కర్రి రవీంద్రా రెడ్డి, కర్రి సంతోష్ కుమార్‌తో పాటు సహాయ కార్యదర్శిలు, సంయుక్త కార్యదర్శిలు, 11 మంది జిల్లా కమిటీ సభ్యులను ప్రకటించారు. త్వరలోనే విజయనగరంలో రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆదినారాయణ తెలిపారు.

అక్రమ రవాణాపై ప్రత్యేక పోలీసుల దాడులు

విజయనగరం : జిల్లా ఎస్పీ పాలరాజు ఆదేశాలతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, కౌంటర్ ఇంటిలిజెన్సు పోలీసులు గత 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా పేకాటలు, పశువుల అక్రమ రవాణా, గొలుసు దుకాణాలపైన, అక్రమ బియ్యం రవాణాలపై ప్రత్యేక దాడులను నిర్వహించింది. పార్వతీపురం పట్టణలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకొని, వారి నుండి రూ.5,770ల నగదును స్వాధీనపర్చుకొని, తదుపరి చర్యలు నిమిత్తం పార్వతీపురం పట్టణ పోలీసులకు అప్పగించారు. విజయనగరం పట్టణంలో పేకాట ఆడుతున్న 8మంది వ్యక్తులను స్పెషల్‌బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకొని, వారి నుండి రూ. 69,600ల నగదును స్వాధీనపర్చుకొని, తదుపరి చర్యల నిమిత్తం విజయనగరం 1వ పట్టణ పోలీసులకు అప్పగించారు. పూసపాటిరేగ మండలంలో దొక్కు ఆట ఆడుతున్న ఒక వ్యక్తిని స్పెషల్‌బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకొని, అతని నుండి రూ.1770 నగదును స్వాధీనపర్చుకొని, తదుపరి చర్యల నిమిత్తం పూసపాటి రేగ పోలీసులకు అప్పగించారు. జియ్యమ్మవలస మండలం కన్నపు దొరవలస గ్రామంలో పేకాట ఆడుతున్న 13మంది వ్యక్తులను స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అదుపులోకి తీసుకొని, వారి నుండి రూ. 10,948 నగదు స్వాధీనపర్చుకొని, తదుపరి చర్యల నిమిత్తం జియ్యమ్మవలస పోలీసులకు అప్పగించారు. వివిధ ప్రాంతాలలో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు 10 గొలుసు దుకాణాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి, అక్రమంగా మద్యంను విక్రయిస్తున్న 10మంది వ్యక్తులును అదుపులోకి తీసుకున్నారు.

రన్నింగ్ ఆలోవెన్సు సమస్యల సాధనకై ధర్నా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: అల్‌ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ తూర్పు కోస్తా రైల్వే వాల్తేర్ డివిజన్ కార్యవర్గం అధ్వర్యంలో స్థానిక దొండపర్తి డీఆర్‌ఎం ఆఫీసు వద్ద, రన్నింగ్ అలోవెన్సు, ఇతర స్థానిక సమస్యల సాధనకై ధర్నా నిర్వహించారు. రైల్వే భద్రతా సంబంధిత లోకో రన్నింగ్ సిబ్బందిలో పేరుకుపోయిన ఖాళీలను తక్షణమే భర్తీ చేసి, రన్నింగ్ సిబ్బందిపై గల తీవ్ర పని వత్తిడిని తగ్గించాలని తద్వారా సురక్షిత పని విధానాన్ని నెలకొల్పవలసిందిగా అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఏడవ వేతన సంఘం నివేదికతో పాటు టీఏకి అనుగుణంగా ప్రకటించవలసిన లోకో రన్నింగ్ సిబ్బంది యొక్క రన్నింగ్ అలోవన్సును ఇప్పటి వరకు ప్రకటించకపోగా, న్యాయంగా రావాల్సిన 1980 ఆర్‌ఏసీ ఫార్ములాని కాదని ఎటువంటి సైద్ధాంతిక ప్రాతిపదిక లేకుండా రన్నింగ్ అలోవన్సును తగ్గించి లోకో రన్నింగ్ సిబ్బంది విషయంలో మరో సారి తీవ్ర అన్యాయానికి రైల్వే శాఖ ప్రయత్నిస్తోంది. లోకోరన్నింగ్ సిబ్బందికి న్యాయబద్ధంగా రావలసిన అలవెన్సులను తక్షణమే పై ఫార్ములా ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, పనిముట్ల సంచి అదనపు భారాన్ని బలవంతంగా రుద్ది లోకోరన్నింగ్ సిబ్బందిని కూలీలుగా మార్చే ఆలోచనకు స్వస్తి చెప్పి, రైల్వే ఇంజన్లలో పనిముట్లను భద్రపరచవలెనని ఆల్‌ఇండియ లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ ధర్నా కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకుల హాజరయి తమ మద్దతును తెలిపారు. ఈ ఆందోళనలో జోనల్ సెక్రటరీ ఎస్.కె. చౌబే, డివిజనల్ సెక్రటరీ ఎ. భోలానథ్, విశాఖపట్నం బ్రాంచి సెక్రటరీ కె.ఎల్.ఎస్. యాదవ్, రాయగడ బ్రాంచి సెక్రటరీ ఆర్ఎం రెడ్డి బచేలి బ్రాంచి సెక్రటరీ డీవీవీ రాజు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



మరుగుదొడ్లు నిర్మించాం.... మరి బిల్లులెక్కడ?

కోటబొమ్మాళి (న్యూస్‌లీడర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించి స్వచ్ఛఆంధ్రప్రదేశ్ నిర్మాణం చేద్దామని ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయటంతో అధికారులకు కోటబొమ్మాళి మండలంలో బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ వల్ల తన సర్వస్వం కోల్పోయి కష్టాలో ఉన్న రైతన్న దగ్గరకు వెళ్ళి చెప్పలేక, వేరే మార్గంలేక, నానా ఇబ్బందులు పడ్డారు. చివరకు శతశాతం మరుగుదొడ్లు నిర్మించకుంటే మీ పై చర్యలు తీసుకుంటామని అటు ప్రభుత్వం ఇటు ఉన్నాధికారులు తేల్చి చెప్పటంతో చేసేంది ఏమీ లేక రైతులపై వత్తిడి తెచ్చి, మరుగుదొడ్డు నిర్మించకుంటే సంక్షేమ పథకాలు రద్దుచేస్తామని దాదాపు మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రజలపై వత్తిండి తెచ్చి నిర్మాణం చేసేలా చర్యలు తీసుకున్నారు. అప్పటికే చేతికొచ్చిన వరి పంటపోయి కష్టాలో ఉన్న రైతన్న మరుగుదొడ్డు నిర్మించానికి డబ్బులు లేకపోయిన ఆదరాబాదరగా అధిక వడ్డీకు అప్పులు చేసి మరి మరుగుదొడ్లు నిర్మించారు. అయితే ప్రస్తుతం ఈ నెల 10వ తేదీలోగా నిర్మించని మరుగుదొడ్లు బిల్లులు నిలుపదల చేయాలని సంకేతం ఇవ్వడంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. కోటబొమ్మాళి మండలంలోగల 38 పంచాయతీలకు గాను 9,700 వ్యక్తిగత మరుగుదొడ్లుకు గాను 6200లకు ఒక్క బిల్లే చెల్లించారని వినియోగదారులు వాపోయారు. ప్రస్తుతం మండలంలో మరో మూడు వేలు వరకు ఒక్క బిల్లు కూడా అవకుండా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ నెల 10వ తేదీ తరువాత ప్రారంభించిన ఈ పనులను నిధులు లేవని అధికారులు చెప్పడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ రేణుకతో ప్రస్తావించగా ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా పూర్తిచేయాలని, అందరికి ఒకేసారి బిల్లులు కావటంతో కొంత టైం పడుతుందని, నిర్మించిన ప్రతి ఒక్కరికి బిల్లులు చెల్లిస్తామని తెలిపారు.



మరుగుదొడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ (ఫైల్‌ఫోటో)

కుప్పకూలిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి



ఫ్లోరిడా : మియామిలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కొత్తగా ప్రారంభమైన ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూలిపోయిన ఘటనలో నలుగురు దుర్మరణం పాలయ్యారు. 9 మందికి తీవ్ర గాయాలుకాగా వారిని ఆస్పత్రికి తరలించారు. భారత కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బ్రిడ్జి కింద పదుల సంఖ్యలో వాహనాలు చిక్కుకుని ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధి కారులు చెబుతున్నారు. ఫ్లోరిడా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, సిటీ ఆఫ్ స్వీట్‌వాటర్‌ను అనుసం ధానించి విద్యార్థులు దాటేందుకు ఈ బ్రిడ్జిని నిర్మించగా.. తాజాగా దీనిని ప్రారంభించారు. సెల్ఫ్ ప్రొ పెల్డ్ మాడ్యూలర్ ట్రాన్స్ పోర్టేషన్ విధానంలో అమె రికాలో నిర్మించిన తొలి బ్రిడ్జి ఇదే కావటం గమనార్హం. ప్రస్తుతం సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఘటనపై దర్యాప్తు చేపట్టామని అధికారులు తెలిపారు. మరోవైపు ప్రమాదంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

బీజేపీకి బుద్ధి చెప్పాలనుకున్నాం.. చెప్పాం

చండీగఢ్ : నియంతృత్వ పోకడలతో వ్యవహరిస్తున్న బీజేపీకి తాము బుద్ధి చెప్పాలనుకున్నామని, అనుకున్నట్లుగానే చెప్పామని బహుజన్ సమాజ్‌వాది పార్టీ అధినేత్రి మాయావతి అన్నారు. ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో తాము ఊహించినట్లుగానే బీజేపీని ఓడించామని చెప్పారు. అనూహ్యంగా ఓటమి పాలయిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముందస్తుగానే లోక్‌సభ ఎన్నికలకు పిలుపునిస్తుందేమోనని ఆమె అభిప్రాయపడ్డారు. ఓ ర్యాలీలో మాట్లాడిన మాయావతి కేంద్రంలో బీజేపీ నియంతలా వ్యవహరిస్తోందని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ సంస్థలను బలహీన పరుస్తోందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీని తలపించే పరిస్థితులు మరోసారి తెరపైకి తీసుకొచ్చిందని ఆరోపించారు.

'ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి మేం ఓ గుణపాఠం చెప్పాలని అనుకున్నాం. అందుకే ఎస్పీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి వారు ఓడిపోయేలా చేశాం. ఈ ఫలితాలకు వారికి నిద్రలేకుండాపోయింది. ఈ ఫలితాలతో ముందస్తుగానే బీజేపీ లోక్‌సభ ఎన్నికలకు వెళ్లే అవకాశం కనిపిస్తోంది. మరింత ఆలస్యం చేస్తే మరింత నష్టం చవిచూడాల్సి వస్తుందని బీజేపీకి తెలుసు. మోదీ ఒకప్పుడు లంచాల విషయంలో నేను తినను.. వేరే వాళ్లను తిననివ్వను అంటూ నినాదాలు చేశారు. కానీ, కోట్ల రూపాయల విలువైన కుంభకోణాలు జరిగాయి.

లలిత్ మోదీ, విజయ్ మాల్యా, నీరవ్‌మోదీ చేసినవన్నీ కూడా పెద్ద పెద్ద కుంభకోణాలే. మొత్తం మింగేయండి అనే నినాదాన్ని ఈ కుంభకోణాలు నిరూపించాయి. అవినీతి పరుల నుంచి నల్లడబ్బు లాగేశామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం దానిని పేద ప్రజలకు ఉపయోగించకుండా పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టింది. బ్లాక్‌మనీ పేరిట కేంద్రం వారికి రాజకీయంగా ఎదురుపడేవారిని లక్ష్యంగా చేసుకుంది. అదే సమయంలో సొంత పార్టీ నేతలపై వచ్చిన ఆరోపణలు మాత్రం కప్పిపుచ్చుకుంది' అని ఆమె ఆరోపించారు.




చంద్రబాబుది రెండు నాలుకల ధోరణి

వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ: ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తన రెండు నాలుకల ధోరణితో ప్రజాకోర్టులో మరోసారి అడ్డంగా బుక్కయ్యారని వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి నిప్పులు చెరిగారు. తొలుత మేము పెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతిస్తామని చెప్పిన ఆయన, ఆపై మాట తప్పి తన నైజమే అంతని నిరూపించుకున్నారని విమర్శించారు. శుక్రవారం ఉదయం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, చంద్రబాబు గతంలో ఎన్నోమార్లు యూ టర్న్ తీసుకున్నారని, ఇప్పుడు తీసుకున్న యూ టర్న్ ఆయన్ను రాష్ట్ర ద్రోహిగా మారుస్తుందని హెచ్చరించారు. ప్రత్యేక హోదా, రాష్ట్ర ప్రయోజనాలపై చంద్రబాబుకు చిత్తశుద్ధి ఎంతమాత్రమూ లేదని ఆరోపించిన విజయసాయి, తమ అవిశ్వాస తీర్మానానికి బీజేపీ, టీడీపీ మినహా అన్ని పార్టీలూ మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.

చంద్రబాబు తన కొమ్మను తానే నరుక్కుంటున్నారు



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటున్నారని భాజపా ప్రతినిధి నర్సింహారావు అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకునేందుకే చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ కేంద్రంపై నెపాన్ని నెట్టుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు విభజన చట్టంలో పేర్కొనని వాటిని కూడా నెరవేరుస్తుంటే బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ పాలనతో దేశం కొత్తపుంతలు తొక్కుతోందని.. ఎన్డీయే కూటమి నుంచి ఆ పార్టీ వైదొలగినా తమకు వచ్చే నష్టం లేదన్నారు. దేశంలో 20కి పైగా రాష్ట్రాల్లో భాజపా, భాజపా మిత్రపక్షాలు అధికారంలో ఉన్నాయని.. దేశ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారన్న దానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని ప్రశ్నించారు.


ఆల్ ఇంగ్లాండ్ నుంచి శ్రీకాంత్ ఔట్



బర్మింగ్‌హామ్: ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్ నుంచి భారత అగ్ర శ్రేణి ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ ఇంటి ముఖం పట్టాడు. గత ఏడాది నాలుగు సూపర్ సిరీస్ టైటిళ్లు గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న శ్రీకాంత్ ప్రిక్వార్టర్స్ నుంచే వెనుదిరుగుతాడని భారత అభిమానులు ఊహించలేదు. ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్ కోసం రేసులో ఉన్న ఆటగాళ్లలో శ్రీకాంత్ ఒకడు.

ప్రిక్వార్టర్స్‌లో భాగంగా చైనాకు చెందిన హుయాంగ్‌తో తలపడిన శ్రీకాంత్ తొలి గేమ్‌లో ప్రత్యర్థికి ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయాడు. దీంతో 11-21తో తొలి గేమ్‌ను కోల్పోయాడు. రెండో గేమ్‌లో పుంజుకున్న శ్రీకాంత్ 21-15తో గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. ఇద్దరూ చెరో గేమ్ గెలవడంతో మూడో గేమ్ హోరాహోరీగా సాగింది. నువ్వా నేనా అన్నట్లు సాగిన మూడో గేమ్‌లో పలుసార్లు ఇద్దరూ పాయింట్లు సమం చేసుకున్నారు. చివరికి 20-22తో శ్రీకాంత్ గేమ్‌ను ఓడిపోవడంతో పాటు మ్యాచ్‌ను కోల్పోయాడు. ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లాండ్ టోర్నీలో శుక్రవారానికి పోరులో నిలిచింది ఇద్దరు భారత క్రీడాకారులు మాత్రమే. అందులో ఒకరు పీవీ సింధు కాగా మరొకరు హెచ్‌ఎస్ ప్రణయ్. క్వార్టర్స్‌లో భాగంగా ఈ రోజు సింధు.. జపాన్ క్రీడాకారిణి ఒకుహారాతో తలపడనుంది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో సింధు ప్రస్తుతం 3వ ర్యాంకులో ఉండగా ఒకుహారా ఆరులో కొనసాగుతుంది. ఈ రోజు వీరిద్దరి పోరు అభిమానులకు కనువిందే. మరో మ్యాచ్‌లో ప్రణయ్.. శ్రీకాంత్‌పై విజయం సాధించిన హుయాంగ్‌తో తలపడనున్నాడు.

దుస్తులపై కేంద్రమంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



ఢిల్లీ: కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కేజే ఆల్ఫోన్స్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. గతంలో భారత్‌కు వచ్చే విదేశీ పర్యాటకులకు ఆహార విషయంలో సూచనలు చేసిన ఆల్ఫోన్స్ తాజాగా వారి దుస్తులపై వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు వచ్చే టూరిస్టులు ఇక్కడి సంప్రదాయా లకు అనుగుణంగా దుస్తులు ధరించాలన్నారు. ఒక దేశ సంస్కృతి సంప్రదాయాలను ఇతర దేశీయులు గౌరవించాలని చెప్పారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'విదేశాల్లో బికినీలు వేసుకుని వీధుల్లో తిరుగుతారు. అలా అని వారు భారత్‌కు వచ్చినప్పుడు కూడా అలాగే చేయకూడదు. ఉదాహరణకు లాటిన్ అమెరికాలోని కొన్ని నగరాల్లో అక్కడి మహిళలు బికినీలు ధరించే వీధుల్లో నడుస్తారు. అక్కడ అది అనుమతించగల విషయమే. అందులో ఎలాంటి సమస్యా లేదు. మన దేశంలోనూ గోవా బీచుల్లో బికినీలో విదేశీయులు కన్పించడం సాధారణమే కానీ అవే దుస్తుల్లో నగర వీధుల్లో తిరుగుతామంటే మాత్రం కుదరదు. మీరు పర్యటిస్తున్న దేశ సంప్రదాయాలను అర్థం చేసుకుని ప్రవర్తించాలి. స్థానిక సంప్రదాయాలను గౌరవించాలి. అలా అని భారత్‌కు వచ్చినప్పుడు చీర కట్టుకోవాలని నేను చెప్పట్లేదు. కానీ మంచి దుస్తులు వేసుకుంటే సరిపోతుంది' అని ఆల్ఫోన్స్ అన్నారు. ఆల్ఫోన్స్ గతంలోనూ విదేశీ పర్యాటకుల గురించి కొన్ని వ్యాఖ్యలు చేసి వార్తల్లోకెక్కారు. భారత్‌కు వచ్చే విదేశీయులు తమ దేశంలోని బీఫ్‌ను తిని రావాలని సూచించారు.

600కి పైగా దేశీయ విమానాలు రద్దు



ముంబై : ఇండిగో, గోఎయిర్ కలిసి ఈ నెలలో 600కి పైగా దేశీయ విమానాలను రద్దు చేస్తున్నట్లు తెలిసింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు గురువారం ఈ ఎయిర్‌లైన్స్ సమర్పించిన షెడ్యూల్‌లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఇండిగో 488 విమానాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించగా.. గోఎయిర్ 138 విమానాలను రద్దు చేయబోతున్నట్లు తెలిసింది. రద్దు అయిన విమానాల జాబితాలను ఈ విమానయాన సంస్థలు తమ సంబంధిత వెబ్‌సైట్లలో పొందుపరిచాయి. ఈ రెండు విమానయాన సంస్థలు ప్రయాణికులకు ప్రత్యామ్నాయ విమానాలను ఆఫర్ చేస్తుండటంతో పాటు, మొత్తం నగదును రీఫండ్ చేస్తున్నాయి.

ఈ రద్దుతో దాదాపు లక్ష మంది ప్రయాణికులు ప్రభావితం కానున్నారని తెలిసింది. వచ్చే నెల నుంచి వేసవి సెలవుల షెడ్యూల్ ప్రారంభం కాబోతుండటంతో, ఈ రద్దు ప్రభావం అప్పుడు కూడా ఉండబోతోంది. ఏప్రిల్‌లో విమానయాన సంస్థలకు ఎంతో డిమాండ్ ఉన్న ట్రావెల్ సీజన్. డిమాండ్ ఎక్కువగా ఉండి, విమానాల రద్దు ఉండటంతో, వచ్చే నెలలో విమానాల ధరలు పెరుగనున్నాయి. ఇండిగో, గోఎయిర్ కలిసి రోజూ 1200 విమానాలను నడుపుతున్నాయి. ప్రాట్, విట్నీ తయారు చేసిన ఇంజిన్లలో తలెత్తిన సమస్యల కారణంగా ఇరు సంస్థలు విమానాలను రద్దు చేసే నిర్ణయం తీసుకున్నాయి. మార్చి 15 నుంచి 31 మధ్యలో ఇండిగో 488 విమానాలను క్యాన్సిల్ చేయగా.. గోఎయిర్ మార్చి 15 నుంచి 22 వరకు 138 విమానాలను రద్దు చేసింది.

మిస్డ్‌కాల్ ఇవ్వండి.. పీఎఫ్ వివరాలు తెలుసుకోండి

చెన్నై: మిస్డ్‌కాల్, ఎస్ఎంఎస్ ద్వారా పీఎఫ్ చందా దారులు ఖాతా వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని ఈపీఎఫ్ అధికారులు తెలిపారు. పీఎఫ్ ఖాతా ఉన్న సభ్యులు 7738299899 మొబైల్ నెంబర్‌కు ఈపీఎఫ్ఓహెచ్ఓ యూఏఎన్ అని టైప్ చేసి పీఎఫ్ వివరాల ను ఎస్ఎంఎస్ ద్వారా పొందవచ్చు. ఈ వివరాలను ప్రాంతీ య భాషల్లో కూడా పొందవచ్చు. తమిళం, ఆంగ్లం, పంజాబీ, గుజరాతీ, మరాఠీ, కన్నడ, తెలుగు, బెంగాలీ భాషల్లో కూడా ఈ సౌకర్యాన్ని కల్పించారు. ఈ సేవలను స్మార్ట్ ఫోన్‌లోనే కాకుండా సాధారణ మొబైల్ ద్వారా కూడా పొందవచ్చన్నారు. వెబ్‌సైట్‌లో ఈపీఎఫ్ఓహెచ్ఓ యూఏఎన్ నెంబరు, మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరులను నమోదు చేసి 011-22901406 టెలిఫోన్ నెంబరుకు మిస్‌కాల్ ఇచ్చి వివరాలు పొందవచ్చు. వీటితో పాటు యూఎంఏఎన్‌జీ ఏపీపీ అనే యాప్ ద్వారా కూడా పీఎఫ్ వివరాలను పొందవచ్చు.

ఐపీఎల్-11 టిక్కెట్ల అమ్మకాలు షురూ

ముంబయి: క్రికెట్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) టిక్కెట్ల అమ్మకాలు మొదలయ్యాయి.

ఐపీఎల్-11 సీజన్‌లో భాగంగా తొలి మ్యాచ్ ముంబయిలోని వాంఖడే స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్‌కు సంబంధించిన టిక్కెట్ల అమ్మకాలకు కౌంటర్లు తెరచినట్లు ముంబయి ఫ్రాంఛైజీ ప్రకటించింది. క్రికెట్ అభిమానులు ఆన్‌లైన్లో www.mumbaiindians.com ద్వారా టిక్కెట్లు కొనుగోలు చేయొచ్చని మీడియాకు వెల్లడించింది. టిక్కెట్ల ధరలు కనిష్ఠంగా రూ.800 నుంచి గరిష్ఠంగా 8,000 మధ్య వివిధ స్థాయిల్లో ఉన్నాయి. సొంత మైదానంలో ముంబయి ఇండియన్స్ ఆడే మ్యాచ్‌ల టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఏప్రిల్ 14న ఢిల్లీ డేర్‌డెవిల్స్‌తో జరిగే మ్యాచ్ టిక్కెట్లను రిలయన్స్ ఫౌండేషన్ సామాజిక బాధ్యతలో భాగంగా అందరికీ విద్య-అందరికీ క్రీడలు ఉద్దేశంతో అండర్ ప్రివిలేజ్డ్ చిల్డ్రన్ కోసం రిజర్వ్ చేసినట్లు పేర్కొంది.

విడాకులు కావాలంటున్న ట్రంప్ కోడలు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోడలు వానెస్సా విడాకుల కోసం కోర్టు కెక్కారు. 2005 నవంబర్‌లో ట్రంప్ పెద్ద కుమారుడు జూనియర్ ట్రంప్‌ను వానెస్సా వివాహం చేసుకున్నారు. వీరిద్దరికీ ఐదుగురు సంతానం. దంపతులిద్దరూ సామరస్యంగా చర్చించుకుని విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు పలు మీడియా వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ విషయమై ట్రంప్ వర్గం మాత్రం స్పందించలేదు. కొన్ని వారాల క్రితం జూనియర్ ట్రంప్ ఎక్కువగా పర్యటనలకు సమయం కేటాయిస్తూ భార్యను పట్టించుకోలేదని దాంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయని వార్తలు వెలువడ్డాయి. దీంతో ఇద్దరూ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు వదంతులు వినిపించాయి. ఇటీవల జూనియర్ ట్రంప్ భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరిలో వానెస్సా ట్రంప్ తన ఇంటికి వచ్చిన ఓ కవర్‌ను తెరవడంతో అందులో నుంచి ఏదో తెల్లని పౌడర్ ఆమెపై పడి ఆస్పత్రి పాలైన విషయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

160 కి.మీ వేగంతో దూసుకెళ్లే తొలి దేశీయ రైలు



ఢిల్లీ : దేశీయంగా రూపొందించిన తొలి సెమీ హైస్పీడ్ రైలు ఈ జూన్‌లో పట్టాలెక్కనుంది. 160 కి.మీ వేగంతో దూసుకెళ్లే ఈ రైలు నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని ఎంతగానో తగ్గించనుంది. 16 కోచ్‌లుగల ఈ ట్రైన్‌ను ప్రీమియమ్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ విభాగంలో తీసుకురానున్నారు. చైర్ కారు సీటింగ్‌తో పాటు అధు నాతన సదుపాయాలున్న ఈ రైలును దాదాపు రూ.100 కోట్ల వ్యయంతో రూపొందించారు. మెట్రో రైళ్ల మాది రిగా వీటికి అధునాతన సాంకేతికతను జోడించారు. ఒక్కో కోచ్ నిర్మాణానికి రూ.6 కోట్ల వ్యయం కాగా.. ఇదే డిజైన్‌తో దిగుమతి చేసుకునే యూరోపియన్ కోచ్‌ల కంటే ఇవి 40 శాతం చౌకైనవి. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)లో వీటిని రూపొందించారు. 'దేశీయంగా రూపొందించిన రైళ్లలో అత్యంత వేగంతో వెళ్లే సెమీ హై స్పీడ్ రైలు ఇది. గంటకు 160 కి.మీ వేగంతో ఇది దూసుకుపోగలదు. ఇవి విజయవంతమైతే.. వీటిని శతాబ్ది ట్రైన్ల విభాగంలోకి తీసుకువస్తాం. వీటిలో మరింత విశాలమైన సీటింగ్ ఉంటుంది. 'మేక్ ఇన్ఇండియా'లో భాగంగా వీటిని రూపొందించాం' అని ఐసీఎఫ్ జనరల్ మేనేజర్ సుధాన్షు మణి వెల్లడించారు. ఈ ఏడాది 1,100 ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు సహా రికార్డు స్థాయిలో మొత్తం 2,500 కోచ్‌లను రూపొందిస్తామని ఆయన వెల్లడించారు.

ఫ్రాన్స్‌లో పాపకు పేరు పేచీ...

కోర్టుకెక్కిన ప్రభుత్వం!



ఫ్రెంచ్ : కన్నా, చిన్నా, నాన్నా, బుజ్జి అంటూ పిల్లలను ముద్దు పేర్లు పెట్టి పిలుచుకుంటాం. ఆ పిలుపులో తల్లిదండ్రులకు పిల్లలపై ఉన్న ప్రేమ కనపిస్తుంది. అయినా పిల్లలకు పేర్లు పెట్టడానికి తల్లిదండ్రులు పడే కష్టం అంతా ఇంతా కాదు. ఒకప్పుడైతే ఏదో ఒక పేరుతో పిలవాలి కాబట్టి పెట్టామా? అంటే పేరు పెట్టేసేవాళ్లు. కానీ ఇప్పుడు పేరు పెట్టాలంటే పుస్తకాలు చూసి, ఇంకెన్నో రిసెర్చ్‌లు చేసి మరీ పెడుతున్నారు? అయితే ఫ్రెంచ్ దేశంలోని ఒక జంట వారి సంతానానికి ఇలానే పేరు పెట్టారు. అయితే ఈ వ్యవహారం చివరకూ కోర్టు మెట్లు కూడా ఎక్కింది. వివరాల్లోకి వెళితే.... గత నవంబర్‌లో ఓ ఫ్రెంచ్ జంట తల్లిదండ్రుల య్యారు. వారికి కలిగిన ఆడ సంతానానికి లియామ్ అని నామకరణం చేశారు. అయితే అది మగవారి పేరు అని, ఆ పేరు ఆమెకు భవిష్యత్తులో నష్టం చేకూర్చేలా ఉందనీ ఒక ప్రాసిక్యూటర్ కోర్టులో కేసు వేశారు. ఆ చిన్నారి పేరును మార్చాలనీ, న్యాయస్థానమే ఆ పాపకు సరైన పేరును సూచించాలని వేడుకున్నారు. అయితే దీనిపై వ్యతిరేకంగా ఆ జంట కూడా కేసు వేసింది. తమకు ఇష్టమైన పేర్లు పెట్టుకోవడం ఈ కాలంలో సర్వసాధారణమే అయినా..ఫ్రెంచ్ ప్రభుత్వం మాత్రం పిల్లలకు పేర్లు పెట్టే విషయంలో కఠినంగానే వ్యవహరిస్తోంది. తల్లిదండ్రులు తమకు నచ్చిన పేర్లు పెడితే... అవి పిల్లల ఇష్టాలకు వ్యతిరేకంగా ఉండొచ్చనీ, ఫ్రెంచ్ చట్టాల్లో దీని గురించి ఉంది. అందుకే తల్లిదండ్రులు ఇలా ఇష్టం వచ్చినట్లు వారి పిల్లలకు నామకరణం చేయవద్దనే అధికారం అక్కడి న్యాయస్థానానికి ఆ అధికారం ఉంది. కోర్టు ఆ చిన్నారికి మరి ఏ పేరు పెడుతుందో..

ఎఫ్ఐఆర్ కాపీని బీసీసీఐకి పంపిన షమి భార్య



కోల్‌కతా: టీమిండియా పేసర్ మహమ్మద్ షమిపై ఆయన భార్య హసీన్ జహాన్ గత వారం కోల్‌కతాలోని లాల్‌బజార్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో పోలీసులు గృహహింస, హత్యాయత్నంతో పాటు మరికొన్ని సెక్షన్ల కింద షమితో పాటు మరో నలుగురిపై కేసులు నమోదు చేశారు.

తాజాగా హసీన్ పోలీస్‌స్టేషన్లో షమిపై తాను చేసిన ఫిర్యాదుకు సంబంధించిన కాపీని బీసీసీఐకి పంపినట్లు ఆమె తరఫు న్యాయవాది జకీర్ హుస్సేన్ తెలిపారు. 'గురువారం కోల్‌కతా పోలీస్ స్టేషన్లో షమిపై నమోదైన ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన కాపీని సీఓఏ ఛైర్మన్ వినోద్ రాయ్‌కి పంపించాం' అని జకీర్ చెప్పారు. ఒక మ్యాచ్‌ను ఫిక్స్ చేసేందుకు పాకిస్థాన్ అమ్మాయి ద్వారా షమి డబ్బు తీసుకున్నట్లు షమి భార్య హసీన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై దృష్టి సారించిన సీఓఏ దీనిపై విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం ఛైర్మన్ నీరజ్ కుమార్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే జకీర్ ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన కాపీని పంపినట్లు తెలుస్తోంది. హసీన్ తనపై చేసిన మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై షమి స్పందించాడు. 'విచారణలో తాను ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు తేలితే ఉరి తీయండి' అని కన్నీటి పర్యంతమయ్యాడు. 'బీసీసీఐ తొందరపడి నా కాంట్రాక్టును రద్దు చేసింది. నేనెప్పుడూ నిజాయితీగానే ఆడాను' అని షమి ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

కేంద్రం నిర్లక్ష్య వైఖరితోనే వైదొలిగాం: సుజనా


ఢిల్లీ: విభజన సమస్యల పరిష్కారంలో కేంద్రం చూపుతున్న నిర్లక్ష్య వైఖ రితోనే ఎన్డీయే నుంచి బయటకు రావాలని నిర్ణయించుకున్నట్లు మాజీ కేంద్రమంత్రి సుజనాచౌదరి తెలిపారు. ఢిల్లీలో ఆయన మీడియా తో మాట్లాడుతూ.. తాము రాజీనా మాలు చేసి వారం రోజులైనా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేద న్నారు. కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగి.. ఎన్డీయే కూటమిలో కొనసాగడం సమంజసం కాదని పార్టీ లోని మెజార్టీ నేతలు అభిప్రాయ పడటంతోనే చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో చిరుజల్లులు...



హైదరాబాద్: హైదరాబాద్‌లో శుక్రవారం ఉదయం చిరుజల్లులు కురవగా, పలు ఫ్లయ్ ఓవర్లపై వాహనదారులు జారి పడుతూ ఉండటంతో, పోలీసులు ట్రాఫిక్ ను మళ్లించారు. చాలా రోజులుగా ఎండలు అధికంగా ఉండటం, ఆ సమయంలో వాహనాలు సిమెంట్ రోడ్డుపైకి విడిచిన పొగ కారణంగా కార్బన్ మోనాక్సైడ్ తదితర పెట్రో వ్యర్థాలు రోడ్లపై పేరుకుపోయాయి. భారీ వర్షం కాకుండా, చిరుజల్లులు కురవడంతో, ఆ దుమ్ము, ధూళి జిగటగా మారి రోడ్డుపై పరుచుకుంది. ఈ విషయాన్ని గమనించని వాహనదారులు తెలుగుతల్లి ఫ్లై ఓవర్, ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ తదితరాలపై దూసుకెళుతూ బ్రేకులు వేసిన సమయంలో స్కిడ్ అయి కిందపడిపోయారు. బైక్ లు అదుపు తప్పగా పలువురికి స్వల్పగాయాలు అయ్యాయి. దీంతో ఎక్కడికక్కడ రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు సిమెంట్ ఫ్లై ఓవర్లపై ట్రాఫిక్ ను నిలిపివేశారు. సిమెంట్ వేసిన రోడ్లపై వాహనాలు నెమ్మదిగా కదిలేలా చూస్తూ ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించే పనిలో నిమగ్నమయ్యారు.


రిహార్సల్ లాంటిది... బీజేపీ, టీడీపీ బ్రేకప్‌పై కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ: ఎన్డీఏతో టీడీపీ తెగదెంపులు చేసుకోవడంపై కేంద్ర మంత్రి ఎంఏ నక్వీ స్పందించారు. పార్లమెంట్‌లో ఏం జరుగుతుందో, ఏ పార్టీ ఏ దారిలో వెళుతుందో చూద్దామని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతీ రాష్ట్రం కొన్ని సమస్యలను, డిమాండ్లను కేంద్రం ముందుంచడం సహజమేనని.. వాటి గురించి తాను వ్యాఖ్యానించబోనని నక్వీ చెప్పారు. అయితే ఎన్నికల సంవత్సరం ఇలా జరగడం కొత్తేమీ కాదని, సాంప్రదాయంగా వస్తుందన్నారు. ఎన్నికల ముందు పార్లమెంట్‌లో ఇవో రిహార్సల్ వంటివని బీజేపీ, టీడీపీ బ్రేకప్‌పై కేంద్ర మంత్రి నక్వీ వ్యాఖ్యానించారు.

పైలట్ డ్రగ్స్ ఇచ్చి రేప్ చేశాడు..

అలస్కా ఎయిర్‌లైన్స్‌పై దావా వేసిన కోపైలట్



సియాటెల్: అమెరికాలోని అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన కోపైలట్ బ్రెట్టీ పినా విమానయాన సంస్థపై దావా వేశారు. అలస్కా ఎయిర్‌లైన్స్ పైలట్ తనకు డ్రగ్స్ ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడని ఆమె ఆరోపించారు. గత ఏడాది జూన్‌లో ఈ ఘటన జరగగా ఎయిర్‌లైన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని, సదరు పైలట్ ఇంకా ఉద్యోగంలో కొనసాగుతున్నారని ఆమె ఆరోపించారు. దీంతో ఆమె ఎయిర్‌లైన్స్‌పై ఫిర్యాదు చేశారు. గత జూన్‌లో సదరు పైలట్‌తో కలిసి మూడు రోజులు ప్రయాణించాల్సి వచ్చిందని, ప్రయాణం మధ్య విరామం సమయంలో మిన్నెపొలీస్‌లో ఈ ఘటన జరిగినట్లు ఆమె వెల్లడించారు. హోటల్ లాంజ్‌లో ఉండగా పైలట్ తనకు వైన్ గ్లాస్ ఇచ్చారని ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియ లేదని చెప్పారు. లేచి చూసే సరికి బెడ్‌పై అతడితో పాటు ఉన్నానని ఫిర్యాదులో వెల్లడించారు.

తనకు డ్రగ్స్ ఇచ్చారని ఆమె ఆరోపించారు. బెడ్‌పై వాంతి చేసుకున్నానని, మరుసటి రోజు కూడా చాలా నీరసంగా ఉందని.. అది హ్యాంగోవర్ వల్ల కాదని ఆమె పేర్కొన్నారు. ఘటన అనంతరం తాను చాలా భయాందోళనలకు గురయ్యాయని, అనారోగ్యంతో బాధపడ్డానని పేర్కొన్నారు. విమానయాన రంగంలో తన 17ఏళ్ల కెరీర్‌ను కోల్పోయినట్లు భయపడ్డానని వెల్లడించారు. తాను తీవ్రమైన దాడికి గురయ్యానని ఆమె సియాటెల్ టైమ్స్‌కు తెలిపారు. తొలుత ఈ విషయాన్ని బయటపెట్టడానికి ఇబ్బందిగా అనిపించిందని, కాకపోతే అతడి వల్ల మళ్లీ ఇలాంటివి జరగకుండా ఉండేందుకు తాను దీనిపై పోరాడాలని నిర్ణయించుకున్నానని బాధితురాలు వెల్లడించారు. ఈ ఘటనపై తాము విచారణ జరుపుతున్నామని, ఇలాంటి ఆరోపణలను సంస్థ చాలా సీరియస్‌గా తీసుకుంటుందని అలస్కా ఎయిర్‌లైన్స్ అధికార ప్రతినిధి బాబీ ఈగన్ తెలిపారు.

టెండర్ ప్రకటనలో సవరణ

విశాఖజిల్లా చోడవరం మండలం గోవాడ పంచాయతీ వేలం ప్రకటన మరియు టెండర్ ప్రకటనలో సవరణలు చేయడం అయినది. దీనికి సంబంధించిన ప్రకటన లీడర్ దినపత్రికలో 16-03-2018లో ప్రచురిత మైంది. అయితే ఈ ప్రకటనలో రెండు సవరణలు ఉన్నాయని తెలియ జేస్తున్నాం. వాటిలో ప్రకటన విడుదల తేదీ 13 మార్చి 2018కి బదులు 21 మార్చి 2018 అని ప్రచురితమైంది. అలాగే షెడ్యూలు ఒకటిలోగల చివరి కోలంలో సాల్వెన్సీలేని పక్షంలో చెల్లించవలసిన అదనపు దరవత్తులో 2500 రూపాయలకు బదులు 25000 రూపాయలు అని ప్రచురితమైంది. కావున ప్రచురితమైనవి పై విధంగా సవరించబడినవి అని ప్రతికా ముఖంగా తెలియజేయడం అయినది. ప్రతీ ఒక్కరూ గమనించగలరు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
8
విశాఖపట్నం
శనివారం 17-3-2018





ఘనంగా రమేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: స్వాతి ప్రమోటర్స్ మేనేజింగ్ డైరక్టర్ మేడపాటి రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు.పలువురు ప్రముఖులు, సంస్థ కార్యాలయ సిబ్బంది, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వాతి ప్రమోటర్స్ వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొని రమేష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా రమేష్‌రెడ్డి వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించడంతో పాటు, అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు పొందుతున్నారని, ఆయన మున్ముందు మరింత వృద్ధిలోకి రావాలని పలువురు ఆకాంక్షించారు.



మహేష్ 'నెంబర్ వన్' భరత్

చూస్తుండగానే ఈ పదేళ్లలో మన స్టార్ హీరోల క్రేజ్ చాలా పెరిగిపోయింది. వారు చేస్తోన్న సినిమాలకు అందుతున్న క్రేజ్ ని చూస్తుంటే ఇండియన్ సినిమాల్లో టాలీవుడ్ కూడా టాప్ లో ఉందని చెప్పడానికి ఎంతో సమయం పట్టేలా లేదు. సినిమా విడుదల అయ్యాక కలెక్షన్స్ ఎంతవరకు అందుకుంటాయో గాని సోషల్ మీడియాలో చేస్తోన్న రచ్చ మాత్రం మాములుగా లేదు. రీసెంట్ గా భరత్ అనే నేను కూడా అలాంటి రికార్డునే అందుకుంది. మహేష్ కెరీర్ లో మరో ప్రతిస్తాత్మక చిత్రంగా భరత్ అనే నేను నిలవడం కాయమని ఇప్పటికే సినీ పండితులు వివరణ ఇచ్చారు. అసలు మ్యాటర్ లోకి వస్తే.. ఇటీవల రిలీజ్ అయిన ద విజన్ ఆఫ్ భరత్ సినిమా యూట్యూబ్ లో సంచలనం సృష్టిస్తోంది. అత్యధిక లైకులు అందుకున్న టాలీవుడ్ టీజర్ గా రికార్డు సృష్టించింది. 526 లైకులతో మహేష్ టీజర్ టాప్ లో ఉంది. దాదాపు 15 మిలియన్ వ్యూవ్స్ అందాయి.



నాని-కొరటాల కాంబినేషన్!



అతి తక్కువ కాలంలో చాలా సింపుల్ గా తన క్రేజ్ పెంచుకున్న ఏకైక హీరో నాని. గత కొంత కాలంగా ఈ న్యాచురల్ స్టార్ పట్టింది బాక్స్ ఆఫీస్ హిట్టే అనేలా సక్సెస్ అందుకుంటున్నాడు. నాని కంటే ముందు వచ్చినా స్టార్ హీరోల వారసులు కూడా ఆ స్థాయిలో ఆధారణం అందుకోలేదు. కానీ నాని చాలా సింపుల్ గా సినిమా సినిమాకు తన మార్కెట్ ను పెంచుకుంటూ పోయాడు. ప్రస్తుతం నాని సినిమాలు మినిమమ్ ముప్పై కోట్లు అనేలా బిజినెస్ చేస్తున్నాయి. దీంతోఈ మనోడు కొంచెం స్టార్ దర్శకులపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. మొన్నటి వరకు కొత్త దర్శకుల తోనే వర్క్ చేసి హిట్ అందుకున్న నాని ఇప్పుడు బడా దర్శకులతో 25 కోట్ల బడ్జెట్ తో సినిమా ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నాడట. నిర్మాతలు కూడా ఒకే అంటున్నట్లు తెలుస్తోంది. అయితే ముందుగా నాని కొరటాల శివతో తన బడా సినిమాల సంఖ్యను స్టార్ట్ చేయనున్నట్లు టాక్ వస్తోంది. కొరటాల కూడా ఎక్కువగా స్టార్ట్ హీరోలతోనే చేస్తున్నాడు. స్టార్ ఇమేజ్ కి కొంచెం దగ్గరగా ఉన్న నానితో చేస్తే బెటర్ అని డిసైడ్ అయ్యాడట. భరత్ అనే నేను తరువాత ఆ ప్రాజెక్ట్

పట్టాలెక్కవచ్చు అనే టాక్ వస్తోంది.కొరటాల మహేష్ తో పనైపోగానే చరణ్ తో ఓ ప్రాజెక్ట్ అనుకున్నాడు. కానీ ఆ హీరో బోయపాటి - జక్కన్న మల్టీస్టారర్ లను లైన్ లో పెట్టాడు. ఆ లోపు నానితో సింపుల్ గా ఓ సినిమా చేస్తే సెట్ అవుతుందని నిర్ణయించుకున్నాడట.

కళ్యాణ్ రామ్ సెకెండ్ మేకోవర్



సినిమా సినిమాకు డిఫరెంట్ గా కనిపించాల్సిన కాలం ఇది. ఈ జనరేషన్ హీరోలకు ఇది తప్పని సరి వ్యవహారం అయిపోయింది. పూరి జగన్నాథ్ సినిమా కోసం హీరో కళ్యాణ్ రామ్ ఫుల్ గా మేకోవర్ అయ్యాడు ఏడాది క్రితం. సిక్స్ ప్యాక్, రఫ్ లుక్ తో డిఫరెంట్ గా కనిపించాడు.అలాంటి వాడు ఇప్పుడు మళ్లీ మరోసారి గెటప్ మార్చేసాడు. ఎమ్మెల్యే సినిమా స్టిల్స్ పూర్తిగా బయటకు వచ్చాయి. బయట పబ్లిసిటీ హోర్డింగ్ లు కనిపిస్తున్నాయి. చూసిన వారంతా కళ్యాణ్ రామ్ ఈ రేంజ్ లవర్ బాయ్ లుక్ లోకి భలే మారాడు అన్న అప్లాజ్ ఇస్తుండడం విశేషం.బృందావనం టైమ్ లో ఎన్టీఆర్ లుక్స్ ను దృష్టిలో వుంచుకుని, క్లీన్ షేవ్ తో క్లాస్ లుక్స్ ట్రయ్ చేసాడట కళ్యాణ్ రామ్. పటాస్ లో అతగాడి కామెడీ టైమింగ్ పండింది. అందుకే ఇప్పుడు అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్ టైనర్ చేస్తున్నాడు.శ్రీను వైట్ల అసిస్టెంట్ ఉపేంద్ర తయారుచేసిన సింపుల్ స్క్రిప్ట్. కానీ ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ జోనర్. స్క్రిప్ట్ తెచ్చినపుడు పూర్తి ఫన్ తో వుందట. లవ్ ట్రాక్ జస్ట్ లీడ్ గా వుందట. అయితే లవ్ ట్రాక్ ను ఇంప్రూవ్ చేసి, ఫన్ జోనర్ ను అలాగే వుంచి కళ్యాణ్ రామ్ కు అనుగుణంగా షేపప్ చేసారట.అంటే కళ్యాణ్ రామ్ నే కాదు, ఎమ్మెల్యే స్క్రిప్ట్ కూడా మేకోవర్ అన్నమాట. ఈ సినిమా 23న విడుదలవుతుంది.



ఆ రెయిడ్ ఇలియానే ఇంటిపైనే!

బాలీవుడ్ కి ప్రస్తుత జనరేషన్ కథలు బాగా బోర్ కొట్టేసినట్లుగా ఉంది. అందుకే అక్కడ రియలిస్టిక్ సినిమాలు ఎక్కువగా వస్తున్నాయి. 80-90ల కాలం నాటి సంఘటనల ను కథలుగా మార్చేసి తెగ తెరకెక్కించేస్తున్నారు. రీసెంట్ గా రిలీజ్ అయిన అజయ్ దేవగన్ మూవీ రెయిడ్ కూడా 80ల కాలం నాటి సంఘటనల నుంచి స్టార్ట్ చేసి.. తాజాగా జరిగిన కొన్నిటి వరకూ కలిపి మొత్తం గుదిగుచ్చి.. ఇన్ కంట్యాక్స్ రెయిడ్స్ థీమ్ తో రూపొందించారు. మూవీ బాగుందంటూ రేటింగులు బాగానే వస్తు_న్నాయి. ఈ చిత్రం ద్వారా తను క్రేజీ హీరోయిన్ అయిపోతానని తెగ ఆశలు పెట్టుకుంది గోవా బ్యూటీ ఇలియానా. సౌత్ నుంచి నార్త్ కు జంప్ అయిన ఈ సుందరి ఖాతాలో.. హిట్టు హిందీ సినిమాలు ఉన్నాయి కానీ.. వాటి సక్సెస్‌లు ఈమెకు అసలే మాత్రం ఉపయోగపడడం లేదు. ఇప్పుడు రెయిడ్ కూడా ఈ కోవలేకే చేరేట్లుగా ఉంది.

సినిమాలో ఇలియానా రోల్ ఏమీ లేకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తెలుగులో కమర్షియల్ సినిమాల్లో కనిపించే హీరోయిన్స్ కంటే.. మరీ దారుణంగా ఉందట ఈమె రోల్.ఇలా పాటల్లో రావడం.. హీరోతో రొమాన్స్ చేసుకోవడం.. కాసేపు హీరోగారితో రాసుకుపూసుకు తిరగడం.. ఇవి మినహాయిస్తే ఇల్లీకి చేయడానికి ఏమీ లేదు. కాకపోతే.. ఆ పాటలు మెలోడీ ట్రాక్స్ కావడం ఒక్కటే కాసింత ఊపిరి పీల్చుకోవాల్సిన విషయం. మరి ఇలాంటి రోల్స్ తో ఇల్లీ ఏం సాధించాలనో?



ఎన్టీఆర్-త్రివిక్రమ్ ఫిక్స్!

టాలీవుడ్ లో చాలా మంది ఎదురుచూస్తున్నది ఎన్టీఆర్-త్రివిక్రమ్ కాంబినేషన్ లో రాబోతున్న సినిమా కోసమే. ఈ సినిమా మీద అంచనాల కన్నా ఆసక్తి ఎక్కువ వుంది. ఈ సినిమా దసరాబరిలోకి వస్తుందని వార్తలు వున్నాయి. అయితే లేటెస్ట్ విషయం ఏమిటంటే, ఈ సినిమా 2019సంక్రాంతి బరిలోకి వస్తుందన్నది.ఎన్టీఆర్ తో సినిమా షూట్ ఇంకా ప్రారంభం కాలేదు. ఎన్టీఆర్ కసరత్తులు, మేకోవర్ వంటి వ్యవహారాలే ఇంకా నడుస్తున్నాయి. త్రివిక్రమ్ శ్రీనివాస్ చాలా స్పీడ్ గా ఈ సినిమాను తీసే ఆలోచనలో వున్నారని గతంలో వార్తలు వినవచ్చాయి. స్క్రిప్ట్ రెడీగా వుందని, గతంలో లాగా కాకుండా చాలా స్పీడ్ గా ఈ సినిమాను ఫినిష్ చేస్తానని తివిక్రమ్ పంతంగా వున్నారని కూడా వార్తలు వున్నాయి. అందుకే దసరా బరిలోకి ఈ సినిమా వస్తుందని అనుకున్నారు.కానీ ఇప్పుడు ప్లానింగ్ మారుతోందని, సంక్రాంతి బరిలోకి వచ్చే అవకాశం వుందని తెలుస్తోంది. ఏప్రియల్ నుంచి చేసినా, కనీసం ఆరు నెలలు పడుతుంది అనుకున్నా, అక్టోబర్ దాటిపోతుంది. అక్టోబర్ ఫస్ట్ వీక్ లోనే దసరా వుంది. నవంబర్ లో దీపావళి వుంది కానీ, సినిమా మార్కెట్ రీత్యా అది అంత సరిపోదు. అందుకే సంక్రాంతి బరిలో దిగడానికే టార్గెట్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు సంక్రాంతికి టార్గెట్ చేసి ఏ సినిమా రెడీ కావడం లేదు. బాలయ్య బయోపిక్ ఒక్కటే ఆ ఆలోచనలో వుందని వినికిడి. కానీ అది జూన్ నుంచి కానీ పూర్తి స్థాయిలో ప్రారంభం అయ్యే సూచనలు లేవు. సంక్రాంతికి రెడీ అవుతుందా? అన్నది అనుమానం. రామ్ చరణ్-బోయపాటి సినిమా సంక్రాంతికి ముందే వచ్చేసే అవకాశం వుంది. అందువల్ల సంక్రాంతి అన్నది బెస్ట్ చాయిస్ అని హారిక హాసిని యూనిట్ ఫిక్స్ అయినట్లు బోగట్టా.



బిగ్‌బజారులో ప్రణీత సందడి

నూతన టైడ్ ప్లస్ ఎక్ట్స్రా పవర్ ఆవిష్కరణ



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: భారంతదేశంలో ప్రముఖ ఫాబ్రిక్ కేర్ బ్రాండ్లలో ఒకటైన టైడ్ ప్లస్ అదనపు పవర్‌తో తయారు చేసిన నూతన టైడ్ ప్లస్ ఎక్స్ట్రా పవర్‌ను శుక్రవారం ద్వారకానగర్ బిగ్‌బజారులో సీని హిరోయిన్ ప్రణీత సుభాష్ చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ మేరకు కొంద సేపు బిగ్‌బజారు వినియోగదారులను అలరించారు. ఈ నూతన ప్రోడెక్ట్‌ను ఆదరించాలని కోరారు. అదనపు శక్తితో శుభ్రపరిచేందుకు ఆదరణలో వున్న టైడ్ నేడు నూతనంగా ఈ ప్రాడెక్ట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. బిగ్‌బజారు స్టోర్ మేనేజర్ మాట్లాడుతూ భాను ప్రకాష్ ఆమెను సగౌరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ ప్రాడెక్ట్‌కు ఆమె ప్రచార కర్తగా వున్నారని చెప్పారు. బిగ్‌బజారులో సందర్శించినందుకు కృతజ్ఞతలుశీఏ తెలియజేశారు.



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832